
## యాషెస్ తొలిరోజే వికెట్ల జాతర

ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్ల మధ్య నేడు ప్రారంభమైన ప్రతిష్ఠాత్మక యాషెస్ సిరీస్ తొలి రోజే పెను సంచలనాలకు వేదికైంది. పెర్త్ స్టేడియంలోని బౌన్స్‌కు అనుకూలించిన పిచ్‌పై ఇరు జట్ల ఫాస్ట్ బౌలర్లు నిప్పులు చెరగడంతో ఒకే రోజు ఏకంగా 19 వికెట్లు నేలకూలాయి. బౌలర్ల ఆధిపత్యంతో మ్యాచ్ నాటకీయంగా మలుపులు తిరుగుతూ అత్యంత రసవత్తరంగా మారింది.


# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక



సూర్యాపేట | శనివారం | 22-11-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:301 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

- హైదరాబాద్‌లో కార్యకలాపాలు ప్రారంభించిన సోనోకో, ఈబీజీ గ్రూప్
- శాశ్వత భవనంలోకి మారిన సోనోకో ఐటీ పెర్ఫార్మెన్స్ హబ్

హైదరాబాద్,నవంబర్21,(నిజం చెప్తుతాం)
ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలకు గమ్యస్థానంగా మారుతున్న హైదరాబాద్‌లో మరో రెండు అంతర్జాతీయ సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించాయి. అమెరికాకు చెందిన సోనోకో ప్రొడక్ట్స్, జర్మనీకి చెందిన ఈబీజీ గ్రూప్ నగరంలో తమ కార్యాలయాలను ఏర్పాటు చేశాయి.ఈ పరిణామం హైదరాబాద్ వ్యాపార అనుకూల వాతావరణానికి నిదర్శనంగా నిలుస్తోంది.

### బీఆర్ఎస్ తెచ్చిన జీవో ప్రకారమే
# భూముల బదిలీ

- అందుకే తక్కువ ధరకు భూములు ఇస్తున్నాం: కేటీఆర్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం
- పదేళ్లు మంత్రిగా ఉన్న కేటీఆర్ ప్రజలకు అవాస్తవాలు చెబుతున్నారన్న శ్రీధర్ బాబు
- పరిశ్రమలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం భూములను తక్కువ ధరకు ఇస్తోంది
- కొన్ని రాష్ట్రాల్లో 99 పైసలకే భూములు ఇస్తున్నారని వెల్లడి



హైదరాబాద్,నవంబర్21,(నిజం చెప్తుతాం)
మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారని, కానీ పరిశ్రమలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం భూములను తక్కువ ధరకు ఇస్తోందని తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పదేళ్లు మంత్రిగా ఉన్న కేటీఆర్ ప్రజలకు అసత్యాలు చెబుతున్నారని విమర్శించారు.తాము గత ప్రభుత్వం మాదిరి అడ్డగోలు జీవోలు, చెల్లింపులు చేయడం లేదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఏం చేసినా దానికి ఓ మతలబు ఉండేదని వ్యాఖ్యానించారు. కేటీఆర్ 9,292 ఎకరాల భూమి గురించి మాట్లాడారని, కానీ పరిశ్రమలను ప్రోత్సహించడం అవసరమని అన్నారు.అయినా 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన జీవో ప్రకారమే తాము నగరంలోని భూముల బదిలీకి అనుమతి ఇచ్చామని అన్నారు. కేటీఆర్ ఫ్రీ హోల్డ్, ల్యాండ్ లీజుకు తేడా తెలియనట్లుగా మాట్లాడుతున్నారని, ప్రభుత్వ భూమిని విక్రయించినట్లు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో కూడా చాలా భూములు బదిలీ చేశారని గుర్తు చేశారు. పారిశ్రామికవేత్తలను ఇబ్బంది పెట్టకూడదని అన్నారు. కొన్ని రాష్ట్రాల్లో 99 పైసలకే భూములను ఇస్తున్నారని గుర్తు చేశారు. పెట్టుబడులు తీసుకురావడం, ఉపాధి పెంచడమే తమ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు.

### తిరుమల శ్రీవారిని
# దర్శించుకున్న రాష్ట్రపతి

- ఆలయ సంప్రదాయాల ప్రకారం రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికిన టీటీడీ
- వేదపండితుల ఆశీర్వచనం స్వీకరించిన రాష్ట్రపతి

నవంబర్21,(నిజం చెప్తుతాం)
రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం పద్మావతి అతిథి గృహం నుంచి బయలుదేరిన ఆమె, తిరుమల సంప్రదాయం ప్రకారం తొలుత శ్రీ భూ వరాహస్వామి ఆలయాన్ని సందర్శించారు.



## యూకే వలస విధానంలో భారీ మార్పులు

- బ్రిటన్‌లో వలసదారుల సెటిల్‌మెంట్‌పై కొత్త నిబంధనలు
- స్థిర నివాసం కోసం 20 ఏళ్ల వరకు వేచి చూడాల్సిన పరిస్థితి



గత 50 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా బ్రిటన్ ప్రభుత్వం తమ వలస విధానంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. కీర్ స్టార్మర్ నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త నిబంధనల ప్రకారం, చట్టబద్ధమైన వలసదారులు సైతం దేశంలో శాశ్వతంగా స్థిరపడటానికి (సెటిల్‌మెంట్) దరఖాస్తు చేసుకోవాలంటే 20 ఏళ్ల వరకు వేచి ఉండాల్సి రావచ్చు. దేశానికి, ఆర్థిక వ్యవస్థకు తోడ్పడే వారికి, నిబంధనలు పాటించే వారికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చేందుకే ఈ సంస్కరణలు చేపట్టినట్లు హోం సెక్రటరీ షబానా మహమూద్ స్పష్టం చేశారు.



### వలస కూలీల పిల్లల చదువుకు
## ప్రభుత్వం భరోసా

- ఇతర రాష్ట్రాల చిన్నారులకు వారి మాతృభాషలోనే విద్యాబోధన
- కేంద్రం సహకారంతో 11 వేల మందికి పైగా విద్యార్థులకు ప్రయోజనం

అమరావతి,నవంబర్21,(నిజం చెప్తుతాం)
పొట్టకూటి కోసం తల్లిదండ్రులు వలస వెళితే, వారి పిల్లల చదువు మధ్యలోనే ఆగిపోకూడదన్న లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా వలస కుటుంబాల పిల్లల కోసం ఈ ఏడాది 236 సీజనల్ హాస్టళ్లను ఏర్పాటు చేసింది.

### సీఎంకు నన్ను అరెస్ట్ చేసే
# ధైర్యం లేదు

- ఈ-కార్ రేసు కేసులో లై డిటెక్టర్ టెస్టుకు తాను సిద్ధమన్న కేటీఆర్
- కడియంను కాపాడేందుకే దానం నాగేందర్ తో రాజీనామా చేయించే ప్రయత్నం అని ఆరోపణ
- అనర్హత వేటు తప్పించుకునేందుకే ప్రభుత్వం ఎత్తుగడ అని విమర్శలు



హైదరాబాద్,నవంబర్21,(నిజం చెప్తుతాం)
సీఎం రేవంత్ రెడ్డికి తనను అరెస్ట్ చేసే ధైర్యం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వంపై, కాంగ్రెస్ నేతలపై కీలక వ్యాఖ్యలు చేశారు. "ఈ-కార్ రేసు కేసులో ఏమీ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. నేను ఏ తప్పూ చేయలేదు. అందుకే లై డిటెక్టర్ టెస్టుకైనా సిద్ధంగా ఉన్నా" అని కేటీఆర్ స్పష్టం చేశారు.పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారంపై కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

### తెలంగాణలో భారీగా
# ఐపీఎస్‌ల బదిలీ

**32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ**

హైదరాబాద్,నవంబర్21,(నిజం చెప్తుతాం)
తెలంగాణలో భారీ సంఖ్యలో ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ బదిలీలలో భాగంగా పోలీసు శాఖలోని ప్రధాన విభాగాలకు కొత్త సారథులను నియమించింది. చౌహాన్‌కు అదనపు డైరెక్టర్ జనరల్ (పర్సనల్) వంటి అత్యంత కీలకమైన బాధ్యతలను అప్పగించింది.మహేశ్వరం డీసీపీగా నారాయణరెడ్డి, ఏడీజీ (పర్సనల్) గా చౌహాన్, నాగర్ కర్నూలు ఎస్పీగా సంగ్రామ్ పాటిల్, వికారాబాద్ ఎస్పీగా స్నేహ మిశ్ర, భూపాలపల్లి ఎస్పీగా సంకేత్, మహబూబాబాద్ ఎస్పీగా శబరీశ్, వనపర్తి ఎస్పీగా సునీత, నార్కోటిక్ ఎస్పీగా పద్మలను బదిలీ చేసింది. మల్కాజ్‌గిరి డీసీపీగా శ్రీధర్, సౌత్ జోన్ డీసీపీగా కిరణ్ ఖార్గే, టాస్క్‌ఫోర్స్ డీసీపీగా వైభవ్ గైక్వాడ్, సీఐడీ డీజీగా పరిమళ నూతన్, పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా ఎం. చేతనలు నియమితులయ్యారు.







### ఏఐ రంగంలో టీసీఎస్
## ముందడుగు

- టీపీజీతో కలిసి రూ.18,000 కోట్ల పెట్టుబడి
- ఏఐ డేటా సెంటర్ వ్యాపారం కోసం చేతులు కలిపిన టీసీఎస్, టీపీజీ

న్యూఢిల్లీ,నవంబర్21,(నిజం చెప్తుతాం)
దేశీయ ఐటీ సేవల దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో మరో కీలక ముందడుగు వేసింది. ఏఐ డేటా సెంటర్ వ్యాపారాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రైవేట్ ఈక్విటీ సంస్థ టీపీజీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. 'హైపర్‌వాల్ట్' పేరుతో ఏర్పాటు చేయనున్న ఈ వెంచర్‌లో రెండు సంస్థలూ కలిసి ఏకంగా రూ.18,000 కోట్లు పెట్టుబడిగా పెట్టనున్నాయి.

### హైడ్రా కబ్జాలను
# పట్టించుకోవడం లేదు

- మహేశ్వరంలో సబిత అనుచరులు చెరువులను కబ్జా చేస్తున్నారని ఆరోపణ
- కబ్జాలపై సబిత స్పందించకపోవడం దారుణమన్న కవిత
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసిందని వ్యాఖ్య
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



హైదరాబాద్,నవంబర్21,(నిజం చెప్తుతాం)
మాజీ మంత్రి, మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో సబితా ఇంద్రారెడ్డి అనుచరులే చెరువులను కబ్జా చేస్తున్నారని ఆమె ఆరోపించారు. కబ్జాలపై ఆమె స్పందించకపోవడం దారుణమని కవిత విమర్శించారు. హైడ్రా కూడా కబ్జాలను పట్టించుకోవడం లేదని ఆమె అన్నారు.

### ఏపీ ప్రయోజనాలను
# కాపాడాలి

**కృష్ణా జలాలపై రాష్ట్ర ప్రయోజనాలను కాపాడండి: సీఎం చంద్రబాబుకు జగన్ లేఖ**

అమరావతి,నవంబర్21,(నిజం చెప్తుతాం)
కృష్ణా నదీ జలాల వివాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వైసీపీ అధినేత జగన్ లేఖ రాశారు. కృష్ణా జలాల వివాదాల ట్రైబ్యునల్-%××% (కేడబ్ల్యూడీటీ-%××%) ముందు త్వరలో జరగనున్న విచారణలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని ఆయన తన లేఖలో విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ప్రభుత్వం కృష్ణా నదిలో 763 టీఎంసీల నీటిని తమ రాష్ట్రానికి కేటాయించాలని డిమాండ్ చేస్తున్న విషయాన్ని జగన్ ప్రస్తావించారు.



## మద్యం సేవించి వాహనం నడిపిన డ్రైవర్‌కు రెండు రోజుల జైలు

వేలేరు నవంబర్ 21(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు పోలీస్ స్టేషన్ మండల కేంద్రంలో ఎస్. ఐ అజ్మీరా సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో హన్మకొండ లోక్యా తండాకు చెందిన గుగులోత్ నర్సింహులు బుధవారం సాయంత్రం మద్యం సేవించి కారు డ్రైవింగ్ చేస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో వేలేరు పోలీసులకు చిక్కడంతో కారు డ్రైవర్ను పోలీసులు పరీక్షించగా మోతాదుకు అధిక మొత్తం మద్యం సేవించినట్లుగా గుర్తించిన పోలీసులు వాహనదారునిపై పోలీసులు కేసు




నమోదు ఈ రోజు కోర్టులో హాజరు పరచడంతో, హనుమకొండ రెండవ హనుమకొండ రెండవ తరగతి అదనపు అదనపు న్యాయమూర్తి ఫాతిమా చిన్నప్పటి సదరు మద్యం సేవించి వాహనం నడిపిన వాహనదారుడికి రెండు రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడంతో వేలేరు పోలీసులు కారు డ్రైవరును హుజురాబాద్ సబ్ జైలుకు తరలించినట్లుగా వేలేరు ఎస్.ఐ సురేష్ కుమార్ పేర్కొన్నారు.

# ఇకనుండి ఆటో ప్రయాణం సేఫ్







**- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆధ్వర్యంలో**




మహబూబాబాద్,21,నవంబర్,(క్రైం రిపోర్టర్(నిజం న్యూస్)శుక్రవారం ఆటో ప్రయాణికుల భద్రతను బలపరిచే కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 1281 ఆటో వాహనాలకు "మై టాక్సీ సేఫ్ " అనే అభయ యాప్‌కు సంబంధించిన క్యూ ఆర్ కోడ్ అమర్చడం పూర్తయింది అలాగే ఆటో నడిపే వ్యక్తులను ఒక సంస్థతో అనుసంధానం చేసి, ప్రతి సంవత్సరం 350 రూపాయల ప్రీమియంతో ప్రమాదంలో మరణానికి ఒక లక్ష రూపాయల భీమా అందే విధంగా ఏర్పాటు చేశారు ఈ భీమా పత్రాలు డ్రైవర్లకు అందజేశారు ప్రయాణికులకు తక్షణ భద్రతా సమాచారం ఆటోలో అసురక్షిత పరిస్థితి ఎదురైనప్పుడు, ప్రయాణికులు ఆటోపై ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే%-%డ్రైవర్ ఫోటో,వ్యక్తిగత వివరాలు,వాహన సమాచారము తక్షణమే మొబైల్‌లో కనిపిస్తాయి ఫోన్ నంబర్‌ని యాప్‌లో నమోదు చేసి "ప్రదేశాన్ని తెలుసుకోండి" అనే ఎంపికను ఎంచుకుంటే,అత్యవసర కాల్,అత్యవసర ఫిర్యాదుఅనే రెండు ఎంపికలు కనిపిస్తాయిలైవ్ స్థానం కమాండ్ కేంద్రానికిప్రయాణికుడు అత్యవసర కాల్ లేదా ఫిర్యాదు పంపిన వెంటనే, వారి లైవ్ స్థానం కమాండ్ కేంద్రానికి చేరుతుంది. ఆటోలో ఎక్కిన క్షణం నుండి దిగే వరకు కమాండ్ కేంద్రం ద్వారా గమనిక కొనసాగుతుంది సమీపంలోని పోలీసు సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని రక్షణ చర్యలు తీసుకుంటారు అభయ యాప్ ముఖ్య ప్రయోజనాలు మహిళా ప్రయాణికులు ఆటో ఎక్కే ముందు క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి డైరెక్టర్ వివరాలు చూసుకోవచ్చుప్రయాణ సమయంలో ఏదైనా వస్తువులు మరిచిపోయినా, యాప్ ద్వారా ఆటోను గుర్తించి తిరిగి పొందవచ్చు ఆ ఆటో డ్రైవర్ గతంలో ఏదైనా నేరంలో పాలుపంచుకున్నట్లైతే, స్కాన్ చేసిన వెంటనే "ఈ ఆటో సురక్షితం కాదు" అనే ఎరుపు సూచన కనిపిస్తుంది అసభ్య ప్రవర్తన, ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి నడపడం, ఢీకొట్టి పారిపోవడం వంటి ఘటనలను కూడా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు ప్రయాణం పూర్తయ్యాక డ్రైవర్‌కు రేటింగ్ ఇవ్వడానికి కూడా అవకాశం ఉంది పోలీసులు ఆటో నడిపే వ్యక్తులు నియమాలు పాటిస్తూ, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకుండా బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, పట్టణ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, బయ్యారం సీఐ రాజేష్,, డోర్నకల్ సీఐ చంద్రమౌళి,ట్రాఫిక్ ఎస్.ఐ అరుణ్ కుమార్,ట్రాఫిక్ సిబ్బంది, అభయ యాప్ రూపకర్త అభిచరన్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశిల పోరాటానికి సింద్దాం కండి




**- ప్రపంచానికి మానవాళికి అభివృద్ధి ఆదర్శం సమానత్వం కావాలంటే కామ్యూనిస్టులతోనే సాధ్యం**
**- సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య**
**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**



మహబూబాబాద్,21, నవంబర్, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)శుక్రవారం రోజు మహబూబాబాద్ పట్టణంలో సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతుల కార్యక్రమన్ని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ నాయకులు జి, నాగయ్య సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మాద రాజకీయాలపై, సైద్ధాంతికంగా పోరాటం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు ప్రపంచంలో లో ఉన్న పెట్టుబడిదారు దేశాలు ఆర్థిక వ్యవస్థ రోజు రోజుకు కుప్పకూలీ పోతుందని అన్నారు ఈ ఆర్థిక మాన్యం నుండి బైటపడాలంటే కమ్యూనిజము సోషలిజమే మార్గమని అన్నారు ప్రపంచంలో చైనా. రష్యా. కుబా. వియత్నం.ఆర్థికంగా విద్య వైద్యం ఉపాధి కుల మతలు లేకుండా రాజకీయాల సమానత్వం టెక్నాలజీ పరంగా అగ్ర రాజ్యాంగ దుసుకోపోతున్నాయని అన్నారుభారత దేశంలో 28,రాష్ట్రాలలో సిపిఎం పార్టీ పరిపాలిస్తున్న కేరళ రాష్ట్రం విద్య వైద్యం ఉపాధి సమానత్వం పేదలు లేని రాష్ట్రం గా దేశానికే ఆదర్శనంగా మెడల్ గాసిపిఎం పార్టీ ముఖ్య మంత్రి పినరాయి విజయన్ ఆధ్వర్యంలో అన్ని రంగాల్లో దూసుకోపోతున్నాదని అన్నారు ప్రపంచం లో ఉన్న పెట్టుబడిదేశాలు సోషలిజం కామ్యూనిజం వైపే చూస్తున్నాయని అన్నారు పార్టీ స్వతంత్ర బలాన్ని పెంచుకోవడంతో పాటు రాజకీయంగా, సైద్ధాంతికంగా బలోపేతం కావాలని అన్నారు రాజకీయ శిక్షణ తరగతులను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు పార్టీ సభ్యత్వం, నిర్మాణం బలోపేతం కావాలని చెప్పారు మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ బూటకపు ఎన్కౌంటర్లు చేస్తూ కేంద్ర హోం శాఖ మంత్రి బహిరంగంగా నిర్దిష్ట తేదీలతో మావోయిస్టులను నక్సలిస్టులను లేకుండా చంపుతామని బహిరంగంగా చెప్పడం ప్రభుత్వ అహంకార ధోరణి అని విమర్శించారు ఆపరేషన్ కగార్ పేరుతో అడవిని నమ్ముకొని బ్రతుకుతున్న ఆదివాసుల ప్రాణాలను పొట్టను పెట్టుకుంటున్నారని అన్నారు మరో కేంద్రమంత్రి ప్రశ్నించే గొంతుకలను అర్బన్ నక్సలైట్లు అనే వ్యాఖ్యానించడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు బీహార్ ఎన్నికలలో భారీ ఎత్తున ఓటు చోరీ జరిగిందని ప్రజలందరూ రోడ్డెక్కినప్పటికీ ఎన్నికల కమిషన్ కి నిమ్మకు నీరెత్తినట్టు కూడా లేదని అన్నారు లౌకిక, ప్రతిపక్ష పార్టీలన్నీ ఎన్నికల ముందు ఆధారాలతో నిరసనలు తెలిపినప్పటికీ బీహార్లో దొంగ ఓట్ల లెక్కలు మరిన్ని పెరిగాయని అన్నారు బతికున్న ప్రజల ఓట్లను ఈసీ తొలగించిందని విమర్శించారు అక్కఆర్ఎస్ఎస్, బీజేపీ హిందుత్వ ఎజెండాను అమలు చేస్తున్నాయని విమర్శించారు మైనార్టీలపై దాడులు చేస్తున్నాయని చెప్పారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మైనార్టీలే లక్ష్యంగా పాలన సాగుతున్నదని అన్నారు బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు రాబోయే రోజులన్నీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేకత పాలనపై ప్రజలకుచ్చిన హామీలను అమలు చేయుటకై విద్య వైద్యం ఉపాధి ఇంటిస్థలాలు పట్టాలు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని ప్రతి కమ్యూనిస్ట్ కార్యకర్త సైనికుడిగా పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలకు సిద్ధాంత, రాజకీయ అవగాహనను పెంచడం కోసమే ఈ శిక్షణ తరగతులను నిర్వహించామని రాబోయే కాలంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకంగా జరిగే పోరాటాలకు తమ పార్టీ శ్రేణులను సంసిద్ధం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి ఒన్ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరి కుంట్ల నాగన్న బానోత్ వెంకన్న శాఖ కార్యదర్శి లు పార్టీ సభ్యులు పాల్గున్నారు.

## బూపెల్లి బానయ్య అంతిమ యాత్రలో పాల్గొన్న ఏఐటీయూసీ,సిపిఐ, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు

రామగుండం నవంబర్ 21,( నిజం న్యూస్) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా దమ్మాయి గూడ లో నివసిస్తున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ),ఇల్లందు బ్రాంచి మాజీ కార్యదర్శి,సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బూపెల్లి బానయ్య అంతిమ యాత్రలో సిపిఐ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,వి.ఎస్ బోస్,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పాల్గొని,బానయ్య భౌతిక కాయం పై అరుణ పతాకం కప్పి శ్రద్ధాంజలి ఘటించారు.సింగరేణి కార్మికులకు,రిటైర్డ్ ఉద్యోగులకు బానయ్య చేసిన సేవలు అనిర్వచనీయమని తెలిపారు.ఈ అంతిమ యాత్రలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్,ఎం.విజయ్



బాబు,ఎస్.నర్సింగ్ రావు,గీస కనకయ్య, కొట్టే మల్లయ్య,ఎం.రాజ నర్సు,చుక్కల నర్సయ్య,కొమ్ము సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.ఆళవందార్ వేణు మాధవ్ఉప ప్రధాన కార్యదర్శిసింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్

## హానికరమైన బయో మెడికల్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పడ వేయకూడదు..





**- అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) జే.అరుణశ్రీ**

రామగుండం నవంబర్ 21, (నిజం న్యూస్)హానికరమైన బయో మెడికల్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పడ వేయకుండా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో..పని చేస్తున్న ఏజెన్సీకి అప్పగించాలని ఆసుపత్రి నిర్వాహకులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ కోరారు.ఈ మేరకు,డి ఎం %డ% హెచ్ ఓ తో కలిసి స్థానిక ప్రభుత్వ,సింగరేణి, ప్రయివేటు ఆసుపత్రుల నిర్వాహకులతో..శుక్రవారం ఎన్ టి పి సి మిలీనియం హాల్ లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...వాడిన సిరంజీలు,ప్లాస్టర్,దూది తదితర ప్రమాదకర వ్యర్థాలను సాధారణ చెత్తలో..పడవేస్తే చెత్త తొలగించేటప్పుడు మున్సిపల్ సిబ్బందికి హాని జరిగే అవకాశం ఉన్నందున,ఈ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా పరిగణించి సదరు ఆసుపత్రి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.డి ఎం %డ% హెచ్ ఓ వాణిశ్రీ మాట్లాడుతూ...బయో మెడికల్ వ్యర్థాలను కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో..పని చేస్తున్న వెంకట రమణ ఇన్సినరేటర్స్ కు మాత్రమే అప్పగించాలని అన్నారు.సదరు ఏజెన్సీ నిర్వాహకులు క్రమం తప్పకుండా ఆసుపత్రుల నుండి,బయో మెడికల్ వ్యర్థాలను సేకరించాలని అన్నారు.నిబంధనలు ఉల్లంఘించిన ఆసుపత్రుల లైసెన్సులను రద్దు చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా బయో మెడికల్ వ్యర్థాలను వేరు చేసి పసుపు, ఎరుపు,నీలం డబ్బాల్లో వేయడంపై అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో..అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్,డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,ప్రభుత్వ,సింగరేణి ఎన్ టి పి సి ఆసుపత్రుల వైద్యాధికారులు, ప్రయివేటు ఆసుపత్రుల నిర్వాహకులు,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు,నగర పాలక సంస్థ సానిటేషన్ విభాగం అధికారులు,సిబ్బంది ఈ సమావేశంలో.. పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేత

**- జువ్వి నర్సింహ్మా**

చౌటుప్పల్,నవంబర్ 21(నిజం చెపుతాం):చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన బద్రి పోశయ్య ఇటీవల మృతిచెందారు.విషయం తెలుసుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ వైస్ ప్రెసిడెంట్ జువ్వి నర్సింహ్మ మృతుడు పోశయ్య కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు.పోశయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మృతుని కుటుంబ సభ్యులకు క్వింటాల్ బియ్యం అందజేశారు.భవిష్యత్తులో కూడా వారి కుటుంబాన్ని ఆదుకుంటానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్ బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు ఊదరి శంకర్,యువజన



కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఊదరి నరసింహ,నాయకులు డాకోజి సతీష్,ఐతరాజు శ్రీకాంత్,వల్లబోతు నరేష్, జేడిమడ్ల కొండల్,దాసరి శేఖర్,వల్లబోతు సంపత్,బద్రి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది సమయపాలన పాటించాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**

చందుర్తి, నవంబర్ 21(నిజం న్యూస్):సిబ్బంది అందరూ తప్పనిసరిగా సమయపాలన పాటించాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్ సీ)ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఓపీ రిజిస్టర్, ల్యాబ్, ఫార్మసీ, ఇమ్యూనైజేషన్ గది, ఇన్ పేషెంట్ గదులు,ఇతర గదులు, ఆవరణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది నిత్యం



అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. ప్రసవాల సంఖ్యపై ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు.

## అంబేద్కర్ సెంటర్ నందు మాల మహానాడు కార్యకర్తల సమావేశం

భద్రాచలం నవంబర్ 21(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో అంబేద్కర్ సెంటర్ నందు మాల మహానాడు పట్టణ అధ్యక్షులు అర్జున్ అధ్యక్షతన జరిగిన మాల మహానాడు భద్రాచలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా భద్రాచలం పట్నంలో ఇసుక ర్యాంపు లేక భవన నిర్మాణ కార్మికులు పనులు లేక చాలా ఇబ్బందులు గురవుతున్నారు ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇసుక ర్యాంపును ప్రభుత్వం ఇల్లు కట్టుకునే వారికి ఇసుక మంజూరు చేయాలని ప్రతిరోజు రాత్రిపూట కొల్లి గూడెం నుంచి రోజుకి 20 ట్రాక్టర్లు దొంగ ఇసుకను తోలుతున్నారని ఏ అధికారి కన్నెత్తు కూడా చోటా లేదని రోజుకి రెండు కోట్లు ప్రభుత్వానికి ఆదాయం గండి కొడుతున్నారని దాసరి శేఖర్ అన్నారు కందుల పాపయ్య రమేష్ శీను కుమార్ రామకృష్ణ రవి కుమారి తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాన్స్య విగ్రహానికి మోక్షం ఎన్నడు

- జిల్లా కలెక్టర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చెప్పినా కదలని పరిస్థితి
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాన్స్య విగ్రహాన్ని మరచిన నేతలు
- కాంస్య విగ్రహానికి అధికారులు పార్టీ నేతలు కదలాలి
- అల్లాడి పౌల్ రాజ్ డిమాండ్



భద్రాచలం నవంబర్ 21(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటులో జాప్యం జరుగుతుందని మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తపరిచారు ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ భద్రాచలం నడిబొడ్డున ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం రోజురోజుకి క్షీణించి పోతుందని దానిని దృష్టిలో పెట్టుకొని గతంలో రాజకీయ నేతలు కాంస్య విగ్రహం తీసుకొచ్చారని దానికి జిల్లా కలెక్టర్ కూడా స్పందించి ఏర్పాటుకి సమ్మతం తెలిపారని బిపిఎల్ కాంట్రాక్టర్కు అప్పచెప్పారని ఆయన పేర్కొన్నారు అయినా ఇప్పటిదాకా తీసుకువచ్చిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో జాప్యం జరుగుతుందని అది సరైనది కాదని ఆయన ఆవేదన చెందారు దీనిపైన ఎక్స్ ఎమ్మెల్యే అలాగే ప్రస్తుత ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు కలగజేసుకుని అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు భద్రాచలం పట్టణంలో ఎస్సీలకు ఏదైనా పని కావాలంటే దాని మీద శ్రద్ధ లేదని కానీ దళితుల ఓట్లు కావాలంటే ఎమ్మెల్యే ఎంపీలకు దళితులపై ప్రేమ చూపించి ఓట్లు వేయించుకుంటున్నారని అలాగే దళితులకి దేవుడైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టడానికి ఎవరు సహకరించట్లేదని ఆయన అన్నారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు ఎక్స్ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఎంపీ బలరాం నాయక్ అలాగే అధికారులు స్పందించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు పెట్టని పక్షంలో దశల వారి పోరాటం చేయడానికి సిద్ధపడతామని ఆయన తెలిపారు.

# చీకట్లో మణుగూరు-బయ్యారం మార్గం

- నిత్యం భయంతో ప్రయాణం! క్రాస్ రోడ్డు వరకు వెలుగులు ఎప్పుడు?
- అఖిలపక్ష పార్టీలు, సంఘాల డిమాండ్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు నవంబర్ 21 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రోడ్డు సమస్యను, లైటింగ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని అఖిలపక్ష పార్టీలు, సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిలపక్ష పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో మణుగూరు తహసీల్దార్ కి ఈ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా భద్రాచలం సబ్ కలెక్టర్ కి, జిల్లా కలెక్టర్ కి ఈ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని మెయిల్ ద్వారా పంపించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీలు, సంఘాల నాయకులు మాట్లాడుతూ మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రోడ్డు యొక్క పరిస్థితిని, ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, సమస్య తీవ్రతను అర్థం చేసుకొని తక్షణమే మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రోడ్డు మరమత్తులు వెంటనే చేపట్టాలని, లైటింగ్ ఏర్పాటు చేయాలని, ప్రజల ఇబ్బందులను తొలగించాలని ప్రభుత్వ అధికారులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, త్వరలో ఎమ్మెల్యే దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్తామని తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతామని అన్నారు. సమస్యల పట్ల ప్రభుత్వం గానీ, ప్రభుత్వ అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గానీ నిర్లక్ష్యం చేస్తే అఖిలపక్ష పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో కలిసి వచ్చే అందర్నీ కలుపుకొని ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఇప్పటికైనా ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆర్.మధుసూదన్ రెడ్డి, బత్తుల.వెంకటేశ్వర్లు, (సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్), దుగ్యాల. సుధాకర్, జక్కుల. రాజబాబు, తోట. రమేష్, జి.వెంకటేశ్వర్లు (సిపిఐ), వై. పూర్ణచందర్ రావు, యార్లగడ్డ. రాజా, మద్దెల. భద్రయ్య, (టిడిపి), లింగంపల్లి. రమేష్, (బిజెపి), రవి (ఎన్ డి), బోయిల్ల. వెంకటేశ్వర్లు, కొండయ్య, చిట్యాల. రజిత (ఎమ్మార్పీఎస్), జె. సూర్యనారాయణ, తురక. మధు (బీసీ సంఘం), వేర్పుల. నరేష్ (మాల మహానాడు) తదితరులు పాల్గొన్నారు.

# పోడు సాగుదారుల పై.. అటవీశాఖ దాడులు ఆపాలి





- పోడు సాగు రైతులకు - హక్కు పత్రాలు ఇవ్వాలి..

చర్ల నవంబర్ 21 (నిజం చెపుతాం)మండలం లోని మారు మూల ఏజెన్సీ ఆదివాసీ గ్రామల్లో సాగు చేసే పోడుభూముల హక్కు పత్రాలు ఇవ్వాలి కేంద్రరాష్ట్రప్రభుత్వాలు. 2006 అటవీహక్కుచట్టం ప్రకారం 5వ షేడ్యూల్ఏరియాల ఆదివాసులకు 1/70, పేసా చట్టం ప్రకారం పోడుభూములుకు సాగు చేసే ప్రతి ఆదివాసీ కుటుంబానికి పోడు భూములు పట్టాలు ఇవ్వాలని ఆదివాసి సంఘాలు. సిపిఐ సిపిఎం.ల ఆధ్వర్యంలో శుక్రవారం భద్రాచలం చర్ల కలివేరు ప్రధాన రహదారిపై తిమ్మిరిగూడెం.చినమిడిసిలేరు. బోటుగూడెం గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం నశించాలని. 2026 అటవీ హక్కుల చట్టం ప్రతిష్టంగా అమలు చేయాలని. 1/70 పీసా చట్టం పతిష్టంగా అమలు చేయాలని నినాదాలు చేశారు దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు సమాచారాన్ని తెలుసుకొన్న రెవెన్యూ శాఖ అధికారి తహసిల్దార్ ఎం శ్రీనివాస్ . ఎస్సై నర్సిరెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫారెస్ట్ అధికారులు జెసిబి లు మళ్లించి వెనక్కు వచ్చేదాకా రాస్తారోకో విరమించేది లేదని మొండికేశారు అటవీశాఖ అధికాలు సాగు చేసే పోడు భూములపై జేసీబీ యంత్రాంగం తో కంధకాలు తీపించడం చట్టవ్యతిరేకం, ఆదివాసులు పై అటవీశాఖ దాడులు మాను కోవాలి లేనిపక్షంతో ఆదివాసుల ప్రతిఘటన ఉద్యమాలు ద్వారా ఫారెస్ట్ అధికారుల విధానాలు తిప్పి కొడతాం అనిహెచ్చరించారు దీంతో పోలీస్ రెవెన్యూ అధికారులు వారికి నచ్చజెప్పి ధర్నాను విరమింప చేశారు ఈ కార్యక్రమం లో ఆదివాసీ సంఘాలు నాయకులు ఆదివాసీహక్కులపరిరక్షణవేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇరప. రాజు దొర,ఆదివాసీసంక్షేమపరిషత్ చర్ల మండలం అధ్యక్షులు కంగాల. అభిరామ్, ఆదివాసీగిరిజనసంఘం జిల్లా నాయకులు కారం. నరేష్, ఆదివాసీ జేఏసీ నాయకులు కోరం. సూరిబాబు, ఆదివాసీసంక్షేమపరిషత్ మండలం కార్యదర్శి కాక. నర్సింహారావు, మూలఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మడకం. చందు. సిపిఐ సిపిఎం నాయకులు ఆదివాసీ గ్రామల పెద్దలు, యువత, మహిళలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు. %జ


# జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో పొరుగువారి హక్కులు పుస్తకావిష్కరణ

భద్రాచలం నవంబర్ 21(నిజం చెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బూర్గంపహాడ్ మండలం సారపాక జమాతే ఇస్లామీ హింద్ పట్టణ అధ్యక్షులు జనాబ్ జహీర్ పాషా ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో కలిసి శుక్రవారం పుస్తకం ఆవిష్కరించారు సారాపాక లోని సాజిదా మజీద్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జహీర్ పాషా, మాట్లాడుతూ జమాత్-ఇ-ఇస్లామీ హింద్ పొరుగువారి హక్కుల గురించి అవగాహన పెంచడానికి మరియు సమాజ బంధాలను బలోపేతం చేయడానికి ఒక జాతీయ ప్రచారాన్ని ప్రారంభించింది,ఇది నవంబర్ 21-30, 2025 వరకు జరుగుతుంది.ఈ ప్రచారం పొరుగువారి హక్కుల గురించి అవగాహనను పెంచడం, ఒంటరితనాన్ని తగ్గించడం మరియు సామాజిక సామరస్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.అన్నారు నేటి ఆధునిక సమాజంలో ఒకే చోట నివాసం ఉంటున్న వారిలో ఒకరితో ఒకరికి ఏమాత్రం సంబంధాలు ఉండటం లేదన్నారు ఇలాంటి తరుణంలో జమాతే ఇస్లామీ హింద్ జాతీయస్థాయిలో ఉద్యమాన్ని చేపట్టి మనుషుల మధ్య ఉండాల్సిన ప్రేమ అనురాగం ఒకరికొకరు అందించుకునే సహాయ సహకారాలు గుర్తు చేయనున్నట్లు తెలిపారు "పొరుగువారి హక్కుల ప్రచారం" పేరుతో ఒక ప్రచారాన్ని చేపట్టింది.అన్నారు వీటి లక్ష్యాలు:పొరుగువారి హక్కుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం.పొరుగువారి మధ్య సంబంధాలను మెరుగుపరచడం మరియు సామరస్యాన్ని పెంపొందించడం.సమాజంలో ఒంటరితనాన్ని తగ్గించడం మరియు బంధాలను బలోపేతం చేయడం.ఉద్యమ కన్వీనర్ సైదుద్దీన్, మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో ఒకే చోట నివాసం ఉంటున్న వారిలో ఒకరితో ఒకరికి ఏమాత్రం సంబంధాలు ఉండటం లేదన్నారు ఇలాంటి తరుణంలో జమాతే ఇస్లామీ హింద్ జాతీయస్థాయిలో ఉద్యమాన్ని చేపట్టి మనుషుల మధ్య ఉండాల్సిన ప్రేమ అనురాగం ఒకరికొకరు అందించుకునే సహాయ సహకారాలు గుర్తు చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సభ్యులు మరియు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.




# అభివృద్ధిలో అనాథలా మారిన జన్నారం మండలం!!

- మూడు జిల్లాల 'ముగ్గులాట'లో..మరుగున పడ్డ జన్నారం!
- జిల్లా మంచిర్యాల..నియోజకవర్గం ఖానాపూర్,నిర్మల్ జిల్లా..పార్లమెంట్ ఆదిలాబాద్ జిల్లా..
- డిగ్రీ కాలేజీ లేక చదువులకు స్వస్తి పలుకుతున్న పేద విద్యార్థులు
- ఉపాధి లేక గల్ఫ్ బాట పడుతున్న యువత..
- మా గోడు వినండి.. మండలాన్ని ఆదుకోండి:29 గ్రామాల ప్రజల డిమాండ్




జన్నారం,నవంబర్ 21,(నిజం చెపుతాం న్యూస్)

దట్టమైన అటవీ సంపద,పక్కనే పారే గోదావరి..ప్రకృతి పరంగా జన్నారం మండలానికి ఏ లోటూ లేదు.కానీ,పరిపాలన పరంగా,అభివృద్ధి పరంగా మాత్రం ఈ మండలం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది.'ఊరు ఉమ్మడిలో..భోజనం పంతిలో' అంచందంగా జన్నారం మండలం పరిస్థితి తయారైంది.మూడు జిల్లాల పరిపాలనా గందరగోళం నడుమ,అభివృద్ధికి నోచుకోక 29 గ్రామాల ప్రజలు సతమతమవుతున్నారు.విచిత్ర విభజన..విడ్డూర పరిపాలనజన్నారం మండలం అధికారికంగా మంచిర్యాల జిల్లా రెవెన్యూ పరిధిలో ఉంది. కానీ,అసెంబ్లీ ఓట్లు వేసేది మాత్రం నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేకు.ఇక ఎంపీ విషయానికి వస్తే ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోకి వెళుంది.ఇలా మూడు జిల్లాల పరిధిలో జన్నారం ముక్కలు కావడంతో.."ఈ మండలం బాధ్యత మాది" అని హక్కుగా భుజాన వేసుకునే నాథుడే కరువయ్యారు.అటు జిల్లా అధికారులు గానీ,ఇటు ప్రజా ప్రతినిధులు గానీ సమన్వయంతో పని చేయకపోవడంతో నిధుల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతోంది.ఫలితంగా దశాబ్దాలు గడుస్తున్నా జన్నారం అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది.ఉన్నత చదువులకు 'ఫుల్ స్టాప్'మండలంలో విద్యా వ్యవస్థ పరిస్థితి మరింత దారుణంగా ఉంది.వేల సంఖ్యలో విద్యార్థులు ఉన్న జన్నారం మండలంలో నేటికీ ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం దురదృష్టకరం.ఇక్కడి తల్లిదండ్రులు అధిక శాతం పేద రైతులు,కూలీలే.ఇంటర్ పూర్తి చేసిన తమ పిల్లలను దూర ప్రాంతాలైన మంచిర్యాల,నిర్మల్ లేదా హైదరాబాద్ పంపి చదివించే ఆర్థిక స్తోమత వారికి లేదు.బస్సు చార్జీలు,హాస్టల్ ఫీజులు భరించలేక ఎంతో మంది తల్లిదండ్రులు తమ పిల్లల చదువును ఇంటర్ తోనే ఆపివేస్తున్నారు."మా కళ్ల ముందే మా పిల్లల భవిష్యత్తు నాశనమవుతోంది.ఇక్కడొక కాలేజీ ఉంటే మా పిల్లలు డిగ్రీలు,పీజీలు చదివి గొప్ప ఆఫీసర్లు అయ్యేవారు కదా"అని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు.ఫ్యాక్టరీలు లేవు..వలసలే శరణ్యం..చదువుకున్న యువతకు స్థానికంగా ఉపాధి కల్పించే ఒక్క పరిశ్రమ కూడా మండలంలో లేదు.దీంతో బతుకు బండి నడవక యువత దిక్కుతోచని స్థితిలో పడుతున్నారు.చేతిలో పని లేక,కుటుంబ పోషణ కోసం యువకులు గల్ఫ్ దేశాలకు,ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు.విదేశాలకు అప్పులు చేసి వెళ్ళిన వారు,అక్కడ చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతూ,ఇక్కడ అప్పులు తీర్చలేక మానసిక వేదన అనుభవిస్తున్నారు.మండలంలో ఫ్యాక్టరీలు నెలకొల్పి ఉంటే,స్థానికంగానే ఉద్యోగాలు చేసుకొని,తల్లిదండ్రుల ఆలనా పాలనా చూసుకునే వాళ్ళమని యువత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులకు సూటి ప్రశ్న..వినండి మా ఆవేదన!ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రులు జన్నారం మండలంపై ప్రత్యేక దృష్టి సారించాలి.రాజకీయాలకు అతీతంగా: జన్నారం కూడా మా జిల్లాలో అంతర్భాగమే అనే భావనతో అధికారులు పని చేయాలి.విద్యావకాశాలు: తక్షణమే ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేసి,వచ్చే విద్యా సంవత్సరం నుండి తరగతులు ప్రారంభించాలి.ఉపాధి కల్పన: స్థానిక వనరులను ఉపయోగించుకునేలా పరిశ్రమలు స్థాపించి యువతకు ఉద్యోగాలు కల్పించాలి.జన్నారం మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి,మా బతుకుల్లో వెలుగులు నింపాలని 29 గ్రామాల ప్రజలు,రైతులు,విద్యార్థులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.లేదంటే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమించడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరిస్తున్నారు.మా డిమాండ్లు ఇవే..జన్నారం మండలంలో తక్షణం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలి.యువతకు ఉపాధి కల్పించేలా పరిశ్రమలు స్థాపించాలి.మూడు జిల్లాల పరిపాలనా గందరగోళానికి పరిష్కారం చూపి,నిధులు కేటాయించాలి.మండల అభివృద్ధిపై కలెక్టర్ ప్రత్యేక సమీక్ష నిర్వహించాలి అని స్థానిక ప్రజానీకం వేడుకొంటున్నారు.

# పల్లె పల్లెనా ముదిరాజ్ జెండా ఎగరాలి



నేరడిగొండ నవంబర్ 21(నిజం న్యూస్, ప్రతినిధి): ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లోని ఈ రోజు కుమారి గ్రామం లో జై ముదిరాజ్ జై జై ముదిరాజ్ అనే నినాదంతో, నవంబర్ 21 తేదీన ప్రపంచ మస్త్యకారుల దినోత్సవ సందర్భంగా ఘనంగా ముదిరాజ్ జెండా పండగ ఎగురవేయడం జరిగింది,తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావం నాటినుండి మత్స్యకారులు ముదిరాజ్ జెండాను ఎగురవేయడం జరుగుతుంది.అదేవిధంగా తెలంగాణలోని ముదిరాజులందరినీ బిసి డి నుండి బి సి - ఏ కు మార్చాలని ,ప్రతి ఊరిలో చెరువులపై ముదిరాజ్ లందరికీ పూర్తి హక్కులను కల్పించాలని,ముదిరాజులకు ఐడి కార్డులు ఇచ్చి, ఇన్సూరెన్సు చేయించి,వారి యొక్క జీవనోపాధికి భరోసా కల్పించేల,ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉపాధ్యక్షులు మందుల రమేష్ మత్యకార సహకార సంఘం అధ్యక్షులు సుంకరీ రాములు, ముదిరాజ్ సంఘం సభ్యులు పెద్దులు,గంగాధర్,హరీష్, దేవేందర్,లింగన్న,విజయ్,భీముడు,గోవర్ధన్,ప్రకాష్ మొదలగు సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉప్పల్ ముదిరాజ్ సంఘానికి 62 లక్షల నిధులు మంజూరు





- ముదిరాజ్ సంఘం ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను అందచేసిన రజిత పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 21 నిజం చెపుతాం ఉప్పల్ ముదిరాజ్ సంఘం అభివృద్ధికి మరో సారి భారీగా నిధులు మంజూరు చేయించినట్లుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు ముదిరాజ్ సంఘం బ్యాలెన్స్ పనులకు కొరకు రూ.62 లక్షలు, నిధులు మంజూరు అయినట్టుగా చెప్పారు ఉప్పల్ ముదిరాజ్ సంఘం సభ్యులకు కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరుకు సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు మంజూరు చేయించినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నట్టుగా చెప్పారు.అందులో భాగంగానే ఉప్పల్ ముదిరజ్ సంఘానికి సైతం నిధుల కేటాయింపు జరిగిందన్నారు ఇదే తరహాలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులను చేపట్టినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మహంకాళి నరసింహ ముదిరాజ్,ఈగ ఆంజనేయులు ముదిరాజ్,ఈగ సంతోష్,మహంకాళి కృష్ణ, ఈగ లక్ష్మణ్,రాపాక వెంకటేష్ ,క%శీ%చె మీది శివయ్య,ఈగ దాసు,ఈగ శ్రీనివాస్ ,ఈగ బాబు ,మంద శేఖర్ , బోరంపేట రాము,ఈగ రాజేష్,తలారి జహంగీర్,, కుషాంగల సతీష్,పాల్గొన్నారు

# స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను కలిసిన కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యుడు కడియం శ్రీహరి తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిశారు. పార్టీ ఫిరాయింపునకు సంబంధించి వివరణ ఇవ్వడానికి మరికొంత గడువు కావాలని ఆయన సభాపతిని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ స్పీకర్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.

# భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు ఇవ్వాలి

హుజూర్ నగర్ నవంబర్ 21 నిజం చెపుతాం న్యూస్ అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

మహిళలందరికీ రూపాయలు 2500 ఇవ్వాలి సిపిఎం డిమాండ్

హుజూర్నగర్,: సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన. హుస్సేన్ శుక్రవారం నాడు అమరవరం గ్రామాలలో వ్యవసాయ కార్మికుల దగ్గరికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకుని మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా పోసనబోయిన. హుస్సేన్ మాట్లాడుతూ.. వ్యవసాయ కూలి గ్రామాలలో పనులు దొరకక రూ, 300 రూపాయలకు 30, 40 కిలోమీటర్లు దూరం పనికి వెళ్తున్నామని పొట్టకూటి కోసం తప్పని ప్రయాణం ఏ ప్రభుత్వం వచ్చిన పేదలను పట్టించుకునే నాధుడే లేదని ప్రజలు వాపోతున్నారు ప్రభుత్వాలు ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలు నెరవేరేనా భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ప్రతి సంవత్సరం 12000 రూపాయలు ఇవ్వాలి. అర్హులైన పేదలందరికీ ఇందిర ఇండ్లు మంజూరు చేయాలి. మహిళలందరికీ రూపాయలు 2500 రూపాయలు ఇవ్వాలి.



వ్యవసాయ కార్మికులకు ట్రేడ్ యూనియన్ హక్కులు కల్పించాలి. వ్యవసాయ కార్మికులకు గ్రామీణ పేదలకు సంక్షేమానికి సమగ్ర చట్టం చేయాలి అని అన్నారు. ఉపాధి హామీ కార్మికులకు 200 రోజులు పని దినాలు పెంచాలి. రోజు కూలి రూ 600 ఇవ్వాలి ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు తేనె లింగమ్మ పోసనబోయిన.గోవిందమ్మ సోమమ్మ మా లచ్చమ్మ కనకదుర్గ రమణ రజిని కోటేష్ కొండయ్య వెంకయ్య వెంకమ్మ సీతారాములు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థి ఎదుగుదలకు ప్రతిభాపాటవ పరీక్షలే కీలకం

హుజూర్ నగర్ నవంబర్ 21 నిజం చెపుతాం న్యూస్ మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హుజూర్నగర్ నందు జన విజ్ఞాన వేదిక సూర్యాపేట జిల్లా వారి ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి ప్రతిభాపాటవ పరీక్ష నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ హాజరైనారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకుచదువుతోపాటు వారి ఎదుగుదలకు ప్రతిభాపాటవ పరీక్షలు కూడా కీలకమేనని తెలిపారు. విద్యార్థులు ఈ వయసులోనే మంచి ఆలోచన దృక్పథాన్ని కలిగి ఉండాలని, శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించుకోవాలని తెలియజేశారు.జనవిజ్ఞాన వేదిక సమాజం పట్ల చేస్తున్నటువంటి కృషిని అభినందించారు. మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాల తెలుగు మీడియం విభాగంలో ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల హుజూర్నగర్, ప్రభుత్వ పాఠశాల ఇంగ్లీష్ మీడియం విభాగంలో ప్రథమ బహుమతి జడ్పీహెచ్ఎస్ అమరవరం ద్వితీయ బహుమతి బాలికోన్నత పాఠశాల హుజూర్నగర్ ప్రైవేటు పాఠశాలల విభాగంలో ప్రథమ బహుమతి గ్రీన్ వుడ్ పాఠశాల ద్వితీయ బహుమతి శ్రీ చైతన్య పాఠశాల రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ బహుమతి మైనారిటీ గురుకుల




పాఠశాల ద్వితీయ బహుమతి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు సాధించారు. మండల స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులకు మేమేంటోలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దాడి నర్సిరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్, ఉపాధ్యాయులు జే ప్రసాద్, కే శేషగిరి, ఆర్ అన్వేష్, ఎస్ వెంకటయ్య యాదగిరి, నర్సయ్య, అత్తి వెంకటేశ్వర్లు, నెహ్రూ నాయక్, రామకృష్ణ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ ఎం రాధాకృష్ణ చౌహానకి ఘన సన్మానం

హుజూర్ నగర్ నవంబర్ 21 నిజం చెపుతాం న్యూస్ మన హుజూర్ నగర్ కోర్టు సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జిగా పని చేసి పదోన్నతిపై సూర్యాపేట మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తిగా పదవి బాధ్యతలు చేపట్టి ఈరోజు హుజూర్ నగర్ రెండవ అదనపు జిల్లా కోర్టుకి ఇంచార్జ్ న్యాయమూర్తి గా వచ్చిన డాక్టర్ ఎం రాధాకృష్ణ చౌహాన్ కి హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూల బొకే లతో గజమాలతో ఘనంగా సత్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి డాక్టర్ ఎం రాధాకృష్ణ చౌహాన్ గారు మాట్లాడుతూ జిల్లా పరిధిలో అదనపు జిల్లా న్యాయమూర్తిగా పనిచేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని తన పరిధిలో కక్షీ దారులలందరికీ సత్వర న్యాయం అందించడం కోసం తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పి మారుతి ప్రసాద్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి అయోషా షరీన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుసాముల రాంరెడ్డి ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు గారు, సీనియర్ న్యాయవాదులు మాధవ రెడ్డి నట్టే సత్యనారాయణ ఎస్ రవికుమారచల్లా కృష్ణయ్య కోనతం శ్రీనివాస్ రెడ్డి కుక్కడపు బాలకృష్ణ కుక్కడపు సైదులు అంబటి శ్రీనివాస్ రెడ్డి ఉప్పల గోపాలకృష్ణమూర్తి ఏ జి పి లు ,రేణుకాదేవి సురేష్ నాయక్ పిపి బొబ్బా కోటిరెడ్డి జుట్టుకొండ సత్యనారాయణగారు,



సుందర్ రాఘవరావు ఆర్ వి రమణా రెడ్డి వట్టికూటి అంజయ్య గారు, కుక్కడపు నరసింహారావు గారు, కొట్టు సురేష్, పాలితి శ్రీనివాస రావు , పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, మీసాల అంజయ్య , పి.చంద్రయ్యా, షేక్ లతీఫ్, కమతం నాగార్జున,ధూళిపాళ శ్రీనివాసరావు,వెంకటేష్ నాయక్ శ్రీను నాయక్ గారు , సైదా హుస్సేన్, పసుపులేటి వీరు,బుడిగే నరేష్, శివకుమార్ విశ్వనాథ్, సుంకరి క్రాంతి కుమార్, నాగ పాషా, గురుమూర్తి, వి యాదగిరి, మహేశ్ బాబు, సాయిరాం, రామారావు,సతీష్, రమేష్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు ప్రదీప్తి దీపికా జె సంధ్యా శృతి ,తదితర న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# మండల స్థాయి టాలెంట్ టెస్ట్.ప్రతిభ కనబరిచిన విద్యార్థులుకు మండల విద్యా అధికారి బహుమతులు అందించారు




**- నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల, నవంబర్ 21/నిజం చెపుతాం న్యూస్:జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలోమండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ శుక్రవారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నతపాఠశాల నేరేడుచర్లనందు కోఆర్డినేటర్ ఎం సైదులు (ఎస్ఏ) నిర్వహించారు ముఖ్యఅతిథిగాపాల్గొన్న మండలవిద్యాధికారి పి సత్యనారాయణరెడ్డి ప్రధానోపాధ్యాయులు బట్టు మధు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు కీత కనకయ్య చార్టర్ ప్రెసిడెంట్ కొనతం సీతారాం రెడ్డి కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావులతోకలిసి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు ప్రభుత్వపాఠశాలలలో ఇంగ్లీష్ మీడియంనందు ప్రథమస్థానం జడ్పిహెచ్ఎస్ దాచారం ద్వితీయ స్థానం పీఎంశ్రీ జడ్పిహెచ్ఎస్ నేరేడుచర్ల తెలుగు మీడియంనందు ప్రథమ స్థానం జడ్పీహెచ్ఎస్ చింతకుంట్ల ద్వితీయ స్థానం జడ్పీహెచ్ఎస్ మేడారం సాధించగా ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రథమస్థానం ప్రగతి విద్యాలయం మరియు ద్వితీయ స్థానం పినాకిల్ పాఠశాల విద్యార్థులుసాధించారు వారికి బహుమతులను లయన్స్ క్లబ్ సౌజన్యంతో అందించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ బాల వెంకటేశ్వర్లు విజ్ఞానశాస్త్ర సహోపాధ్యాయులు ఆర్ శౌరి ఎం జానకి రాములు ఎం మాధవి భానుమతి చల్లా ప్రభాకర్ రెడ్డి రామాంజనేయులు శ్రీనివాస్ రషీద్ ఖాన్ వివిధ పాఠశాలలఉపాధ్యాయులు విద్యార్థులుపాల్గొన్నారు

## బోథ్ మార్కెట్లో సోయా మొక్కజొన్న కొనుగోలు తాత్కాలికంగా నిలిపివేత

నేరడిగొండ /బోథ్ నవంబర్ 21( నిజం న్యూస్, ప్రతినిధి ) అదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని వ్యవసాయ మార్కెట్లో సోయా మరియు మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో అధిక మొత్తంలో నిలువ ఉండడంతో రేపటినుండి అనగా నవంబర్ 22 నుండి 24 వరకు కొనుగోలు కేంద్రం తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి తెలిపారు. తిరిగి 25వ తేదీ నుండి యధావిధిగా కొనుగోలు చేస్తామని తెలిపారు.



# జన గణన వివరాలు పూర్తిస్థాయిలో గోప్యంగా ఉంటాయి



**- ఆర్టిఐ, కోర్టుల ద్వారా కూడా సమాచారాన్ని పొందలేరు**

**- జన గణన అధికారులకు ప్రజలు సమాచారం నిష్పక్షపాతంగా అందించండి**

**- పూర్తిస్థాయిలో డిజిటల్ రూపంలో సర్వే**

**- ప్రీ టెస్ట్ జనగణన సర్వే దేశానికి ఆదర్శం కావాలి**

**- జన గణన డైరెక్టర్ భారతి హెూలీ హేరీ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ పినపాక నవంబర్ 21 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: జనగణన ప్రక్రియలో సవాళ్లు, సమస్యలను గుర్తించడం కోసం ప్రీ టెస్ట్ జనగణ కార్యక్రమం డిజిటల్ రూపంలో నిర్వహించడం జరుగుతుందని జనగణన డైరెక్టర్ భారతి హెూలీ హేరీ అన్నారు. శుక్రవారం పినపాక రైతు వేదికలో జనగణన ఎన్యుమరేటర్ల కు, సూపర్వైజర్లకు నిర్వహించిన సమావేశానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ డేటా సేకరణ కోసం ఉపయోగించే మొబైల్ యాప్, ఇతర డిజిటల్ సాధనాలను పరీక్షించడం,ముందుగా సిద్ధం చేసుకున్న ప్రశ్నలు, పద్ధతులను మూల్యాంకనం చేయడం,లాజిస్టిక్స్, శిక్షణ ప్రభావం, ప్రింటింగ్ ప్రక్రియలు వంటి వాటిని అంచనా వేయడం కోసం ఈ సర్వే నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఎటువంటి అనుమానాలున్న వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ సర్వే తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక, సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం, నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం లో జరుగుతుందని తెలిపారు.అనంతరం జనగణన డైరెక్టర్ భారతి హెూలీ హేరీ మాట్లాడుతూ ప్రీ-టెస్ట్ జనగణన అనేది 2027లో జరగనున్న జాతీయ జనగణనకు ముందు నిర్వహించే ఒక పరీక్ష అన్నారు. ఇది నవంబర్ 10 నుండి 30 జరుగుతోందన్నారు.పినపాకలో 7 రెవెన్యూ గ్రామాల్లో సర్వే జరుగుతోందన్నారు. 44 మంది టీచర్లకు ఎన్యుమరేటర్లగా, ఏడుగురికి సూపర్వైజర్లుగా బాధ్యతలు అప్పగించామన్నారు. ఈ సర్వేలో కుటుంబాల వివరాలతో పాటు, ఆహార అలవాట్ల వంటి ప్రశ్నలు ఉంటాయన్నారు.డిజిటల్ పరిజ్ఞానంతో మొదటిసారిగా, డేటాను సేకరించడానికి ఎన్యుమరేటర్లు మొబైల్ యాప్ను ఉపయోగిస్తారని తెలిపారు. మొబైల్ యాప్ లో అనుమానాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారుఅనంతరం ఎన్యూరేటర్లు యాప్ లో వచ్చిన సమస్యలను కలెక్టర్, డైరెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లగా ఆ సమస్యల విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ సెన్సెస్ ఆపరేషన్ ఆర్ శేఖర్, డిప్యూటీ డైరెక్టర్ ఎసుబ్బరాజు, సెన్సెస్ ఆఫీసర్లు సతీష్, హిమవర్ష, హరిత, వినయ్, తిరుపతి, తహసిల్దార్ గోపాల కృష్ణ, ఎంఈఓ నాగయ్య, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

**డి హెచ్ ఈ డబ్ల్యూ లిఆర్థిక అక్షరక్షత నిపుణుడులిగడ్డం నికిలేష్ రెడ్డి**






నేరడిగొండ / బజార్హత్నూర్ 21(నిజం న్యూస్, ప్రతినిధి): మహిళా శిశు సంక్షేమ శాఖ మిషన్ శక్తి మహిళా సాధికారత కేంద్ర ఆధ్వర్యంలో చైల్డ్ మ్యారేజ్ 30 రోజుల క్యాంపెన్లో భాగంగా ఈరోజు బజారత్నూర్ మండల్ మోడల్ స్కూల్లో బాల్య వివాహ ముక్త్ భారత్ పై కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ బాల్య వివాహాల వలన కలిగే అన్ని రకాల అవరోధాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించి ఒకవేళ మన చుట్టుపక్కల బాల్య వివాహాలు జరిగితే వాటి గురించి సమాచారం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి అందించాలని చెప్పడం జరిగింది.అదేవిధంగా బాలలందరూ వారికి రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులు వినియోగించుకుంటూ హక్కులకు ఎటువంటి భంగం కలిగిన వెంటనే నెంబర్ కి కాల్ చేసి సమస్యను చెప్పాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిహెచ్ఈడబ్ల్యూ ఆర్థిక అక్షరాస్యత నిపుణుడు గడ్డం నిఖిలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలందరూ క్రమశిక్షణతో మెలిగి వారి జీవితంలో అభివృద్ధి చెంది తద్వారా వారి సమాజానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో సూర్ ఎన్జీవో మండల కోఆర్డినేటర్ నారాయణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మరియు టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇసుక లారీ పల్టీ..

**-ప్రాణాలతో బయట పడ్డ డ్రైవర్..**



చర్ల నవంబర్ 21 (నిజం చెపుతాం) మండలంలోనితాలిపేరు బ్రిడ్జి సమీపంలో చర్ల వైపు నుండి వెళుతున్న ఇసుక లారీ ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి లోయలో పడిపోయింది లారీ డ్రైవర్ జాలయ్య తెలిపిన వివరాల ప్రకారం దండుపేట నుండి ద్విచక్ర వాహన పై ప్రధాన రహదారి పైకి చూసుకోకుండా వచ్చే క్రమంలో ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయే



ప్రయత్నం లో అదుపుతప్పడంతో ఇసుక లారీ లోయలో పడిపోయిందని లారీ డ్రైవర్ జాలయ్య తెలిపాడు ఎవరికి ప్రమాదం జరగలేదని తెలిపాడు

## నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టిందన్నారు

శేరిలింగంపల్లి, నవంబర్ 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇటీవలే భారీ మెజారిటితో ఎమ్మెల్యేగా గెలిచిన వి నవీన్ యాదవ్ ని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హైదరాబాద్ యూసుఫ్ గూడా నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్



పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టిందన్నారు. నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపులో ఎంతో కష్టపడి పని చేసిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు సైతం కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, మారబోయిన సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయంకృషితో ఎదగాలి

**డిసిసిబి డైరెక్టర్ వెంకటేష్ గుప్తా**

నిజం చెపుతాం నవంబర్ 21 కద్తాల్ : యువకులు తల్లిదండ్రుల పై ఆధారపడకుండా స్వయంకృషితో ఎదగాలని డిసిసిబి డైరెక్టర్ వెంకటేష్ గుప్తా అన్నారు. శుక్రవారం మండలంలోని మిల్క్ చిల్లింగ్ సెంటర్ ఆవరణలో ఉన్న కాంప్లెక్స్ లో బావండ్ల పల్లి రాము ఏర్పాటు చేసుకున్న కిరాణా షాపు మరియు కూరగాయల దుకాణాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన, యువత స్వయంకృషితో



ఎదిగినప్పుడే దేశం అభివృద్ధిలో పయనిస్తుందని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందకుండా తమలో ఉన్న ప్రతిభను వెలికి తీసి స్వయంకృషితో ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పాండు నాయక్, సిద్ధిగారి సురేష్, సిద్ది గారి దాసు, శ్యాంసుందర్ గౌడ్, నాగార్జున, రాయకంటి సురేష్, జగదీష్ గౌడ్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు వి వీరేందర్ గుప్తా, సాయి గుప్తా, రవి గుప్తా, సురేష్, మైనార్టీ సెల్ నాయకుడు షఫీ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# పేదోడి అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి**
**- పీ సీ సీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్**



నిజం చెబుతాం నవంబర్ 21 కడ్తాల్ : పేదల సొంతింటి కలను నేరవేర్చేందుకే రాష్ట్రప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించిందని టీ పీ సీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం లో రేవంత్ రెడ్డి సీఎం సహకారం తో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి వందల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నారని గత ప్రభుత్వం పదేళ్ల నుండి ఒక్క ఇల్లు ఇచ్చిన పాపానా పోలేదని అన్నారు. కడ్తాల మండలం కర్కల్ పహాడ్ గ్రామంలో ఉడుతల నీలా మల్లేష్ దంపతులు గారి ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డి సీ సీ ప్రధాన కార్యదర్శి నేనావత్ బిక్య నాయక్,పంచాయతీ కార్యదర్శి జంగయ్య,జిల్లా నాయకులు జాటోవత్ జవహర్ లాల్ నాయక్, రంగారెడ్డి జిల్లా కో -కో ఆర్డినేటర్ విష్ణు, అయోధ్య గార,, ఇందిరమ్మ కమిటీ మెంబర్ సయ్యద్ జలాలుద్దీన్,, ఇందిరమ్మ కమిటీ మెంబర్ పట్నం శివరాజు , యూత్ కాంగ్రెస్ నాయకులు తుల్సి రాం నాయక్ , మల్లేష్ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే



నిజం చెబుతాం నవంబర్ 21 కడ్తాల్ : కడ్తాల్ నుండి చల్లంపల్లి , సాలార్ పూర్ వరకు రూ 20 కోట్లు మంజూరి చేయించి శుక్రవారం ఉదయం స్థానిక మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బీటీ రోడ్ ని ప్రారంభించారు,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలల్లో తెలంగాణ రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డి పాలనలో మరింత అభివృద్ధి చెందుతుంది అన్నారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ యట గీత నర్సింహా వైస్ చెర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి పిసిసి సభ్యులు అయిల్లా శ్రీనివాస్ గౌడ్ డిసిసి కార్యదర్శి గూడూరు శ్రీనివాస్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులూ చల్లా సురేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ నాయిని నరేందర్,కడ్తాల్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రసిడెంట్ పోతుగంటి అశోక్,అడ్వాకేట్ గణేష్,చల్లంపల్లి గ్రామా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోసుల తిరుపతి రెడ్డి గాజుల జంగారెడ్డి గోపాల్ రెడ్డి గొర్ల శ్రీనివాస్ రోళ్ళు కిరణ్ రావిచెడ్ మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి విట్టలయ్య రాజమోనీ మహేష్ నాయిని మల్లేష్ ఈ రెడ్డి యాదగిరి రెడ్డి ఛందోజి రోడ్ కాంట్రాక్టర్ మురళి హరి తది తరులు పాల్గొన్నారు.

# కొత్త యుగంలోకి ఇంటర్మీడియట్ విద్య అడిగిడుతోంది : జూనియర్ కాలేజీ లైబ్రరీయన్స్ అసోసియేషన్




సోమాజిగూడ, నవంబర్ 21(నిజం చెప్తాం): తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మధ్యతరగతి, పేద, బలహీన వర్గాలకు సమాన విద్యా అవకాశాలను కల్పించడానికి కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర జూనియర్ కాలేజీ లైబ్రరీయన్స్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు బి. బాలు నాయక్, ప్రధాన కార్యదర్శి ఓ. శివ కుమార్ లు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యా శాఖ నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తుందన్నారు. యు డి ఐ ఎస్ ఇ, శాశ్వత విద్యా సంఖ్య ని తప్పనిసరి చెయ్యడం ఆధునీకరణ వైపు ఒక కీలక అడుగుగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యా శాఖ ను పర్యవేక్షిస్తూ ప్రతీ పాత జిల్లాకు ఒక ప్రత్యేక అధికారిని నియమించారన్నారు. కళాశాల ప్రవేశాలను పెంచడం, అవగాహన కార్యక్రమాలను, సౌకర్యాల మెరుగుదల వంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాలను విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా పర్యవేక్షణలో జరుగుతున్నాయని తెలిపారు. సీఎం డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుకు పది కోట్లు కేటాయించిన విషయాన్ని గుర్తు చేస్తూ ప్రతీ కాలేజీకి పదివేల నుండి ఇరవై వేల వరకు మెయింటైనెన్స్ కొరకు ఇవ్వడం హర్షణీయం అన్నారు. ఐతే ప్రమోషన్ లేని ఏకైక శాఖ లైబ్రరీ శాఖ మాత్రమే అని,లైబ్రరీయన్లకు ప్రమోషన్ ఛానల్ ను ఏర్పాటు చెయ్యాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సందీప్, మహేందర్, కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నా కుటుంబానికి రక్షణ కల్పించండి : ముఖ్యమంత్రికి బాధితురాలి విజ్ఞప్తి



సోమాజిగూడ, నవంబర్ 21(నిజం చెప్తాం): ఇటీవల తన భర్త అశోక్ పై ఇటుకపల్లి వెంకటేష్ అనే వ్యక్తి,అతనితో మరి కొందరు అసత్య ఆరోపణలు చేస్తూ కుటుంబం మొత్తం ఇబ్బంది కలిగిస్తూ ఇంటి వద్ద నానా హడావిడి చేస్తున్నాడని, తన కుటుంబం తప్పిదం ఉంటే కోర్టు ద్వారా వెళ్ళాలి కానీ ఇలా ఇంటి వద్దకు వచ్చి భయం కలిగించేలా వ్యవహరిస్తున్నారని తనకు రక్షణ కల్పించాలని బాధితురాలు శ్రీలక్ష్మి నేరేటి విజ్ఞప్తి చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో శ్రీలక్ష్మి నేరేటి ఆమె కుమారుడు ప్రణయ్ విష్ణులు మాట్లాడుతూ తన భర్త ఎన్.అశోక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ లో డ్రైవర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడని,తాము గతంలో కొన్ని సంవత్సరాల పాటు చిట్టీల వ్యాపారం చేశామని, తమకు అప్పుగా ఇచ్చిన వారిలో కొందరు తమ ఇంటి వద్దకు వచ్చి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని,ఇదే విషయమై రాయదుర్గం పి ఎస్ లో రెండు సార్లు కంప్లైంట్ ఇచ్చినా ఇప్పటి వరకు తమ ఫిర్యాదు విషయం లో పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఏ విషయమైనా న్యాయస్థానం ద్వారా తేల్చుకోవాలి కానీ ఇలా ఇంటి వద్దకు వచ్చి భయభ్రాంతులకు గురి చెయ్యకుండా తగు చర్యలు తీసుకొని తమకు న్యాయం చెయ్యాలని శ్రీలక్ష్మి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.

## ఈనెల 23 న జరిగే మాలల రణభేరిని విజయవంతం చెయ్యండి : చెన్నయ్య





సోమాజిగూడ, నవంబర్ 21(నిజం చెప్తాం): మాలలకు జరిగిన అన్యాయం పైన రాష్ట్ర ప్రభుత్వం రోస్టర్ విధానంతో మాలలతో పాటు 25 కులాలకు తీవ్ర అన్యాయం చేసిందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య ఆరోపించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..మాలలకు జరిగిన అన్యాయంపై ఈనెల 23న ఆదివారం సరూర్ నగర్ స్టేడియం గ్రౌండ్లో మాలల రణభేరి మహాసభను మాల మహానాడు ఆధ్వర్యంలో మహాసభను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్రంలో ఉన్న మాలలు అంతా తరలివచ్చి మాలల భవిష్యత్ తరాలకు ఉపయోగ పడే విధంగా విద్య, ఉద్యోగాల్లో ప్రమోషన్ల కోసం ఉద్యమించాలని అన్నారు.ఈ సభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాల సోదర సోదరీమణులు అందరు భారీ ఎత్తున తరలిరావాలని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు ప్రతినిధులు బూర్గుల వెంకటేశ్వర్లు, రంజిత్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గోపి నగర్ బీసీ హాస్టల్ పిల్లలకు మత్తు పదార్థాల పట్ల అవగాహన కార్యక్రమం





శేరిలింగంపల్లి, నవంబర్ 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి గోపి నగర్ జనచైతన్య సంఘం సభ్యుడు గ్రేటర్ హైదరాబాద్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ అధ్యక్షులు బజార్ ఘట్ రమేష్, ఆనంద్ స్థానిక చందానగర్ సబ్ ఇన్స్పెక్టర్ కాజా మోహినూద్దీన్ చే గోపి నగర్ బీసీ హాస్టల్ విద్యార్థులకు గంజాయి, మాధకాద్రవ్యలు పట్ల అవగాహన కల్పించడంతోపాటు గంజాయి వంటి మాదకాకద్రవ్యాలు జీవితాలను ఎలా దెబ్బతీస్తాయి ఆరోగ్యానికి ఎంత హానికరమో దాని వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు చదువు జీవితంలో ఎంత ముఖ్యమైన చదువు వారి భవిష్యత్తును ఎలా మారుస్తుంది అని విషయాలను తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ అధ్యక్షులు రమేష్, ఆనంద్ బీసీ హాస్టల్ వార్డెన్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబర్‌పేట్‌లో బిటి ఫ్రెండ్స్ యూత్ క్రికెట్ టోర్నమెంట్





అంబర్పేట్ నవంబర్ 21 ( నిజం చెపుతాం)అంబర్‌పేట్ వాటర్‌వర్క్స్ గ్రౌండ్‌లో సమీర్, ముక్రం ఆధ్వర్యంలో నిర్వహించిన బిటి ఫ్రెండ్స్ యూత్ క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా అంబర్‌పేట్ కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ హాజరయ్యారు.నిర్వాహకుల ఆహ్వానాన్ని స్వీకరించిన కార్పొరేటర్, టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులు అందజేశారు.ఈ సంర్భంగా కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ"యువత క్రీడల్లో రాణించాలని కోరుకుంటున్నాం. క్రీడాకారులకు అన్ని విధాలుగా మా వంతు సహాయ సహకారాలు అందిస్తాము" అని తెలియజేశారు.అలాగే టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన సమీర్, ముక్రంలను శాలువాలు కప్పి సన్మానించి అభినందించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహేష్ ముదిరాజ్, మోసిన్, ఆదిల్, జమీల్, డాక్టర్ పాషా, సమీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.ం

# నవీన్ యాదవ్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**- రాష్ట్ర క్యాబినెట్లో నవీన్ యాదవ్ కు చోటు కల్పించాలని డిమాండ్**
**- మారమోని శ్రీశైలం యాదవ్**
**- నూతన ఎమ్మెల్యేని కలిసి అభినందనలు.**



శేరిలింగంపల్లి, నవంబర్ 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు మంత్రి పదవి ఇవ్వాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మారమోని శ్రీశైలం యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు యాదవ సంఘాలతో కలిసి నవీన్ యాదవ్ ని కలిసి మాట్లాడారు. మంత్రి వర్గంలో యాదవ ఎమ్మెల్యేకి చోటు కల్పించాలని.. తద్వారా బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. ఉత్కంఠగా సాగిన పోరులో నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించారని.. అలాంటి పోరాటపటిమ ఉన్న వ్యక్తి కేబినెట్ లో ఉంటే బీసీ వర్గాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. వెంటనే మంత్రివర్గంలోకి తీసుకుని హోం లేదా విద్య వంటి కీలక శాఖలను కేటాయిస్తే.. బీసీలకు కాంగ్రెస్ పార్టీ మరింత దగ్గరయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా.. నవీన్ యాదవ్ ని కలిసి ఘనంగా సత్కరించారు.

## వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ శాఖమూరి శ్రీకాంత్

**- డి.సి. ఓ. ఉత్తర్వుల ప్రకారం తిరిగి నియమాకం.**



నేరేడుచర్ల, నవంబర్ 11/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో గతంలో అవినీతి ఆరోపణలపై సస్పెండ్ అయిన సహకార సంఘం చైర్మన్ శ్రీకాంత్ ని శుక్రవారం నాడు మళ్లీ తిరిగి పెంచికల్ దిన్న వ్యవసాయ సహకార సంఘం ఛైర్మెన్ శాఖమూరి శ్రీకాంత్ ని డైరెక్టర్ గా వల్లంశెట్ల నారాయణ ని కోర్టు ఉత్తర్వుల ప్రకారం తిరిగి నియమిస్తూ డీసీఓ సూర్యాపేట గ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.21.11.2025.శుక్రవారం నుండి శాఖమూరి శ్రీకాంత్ పెంచికల్ దిన్న పిఎసిఎస్ చైర్మన్ గా కొనసాగుతారని అధికారులు తెలిపారు.

# జిల్లా అంతటా వాహన తనిఖీలు మరింత కఠినం మద్యం తాగి నడిపితే ఉపేక్షించేది లేదు



నవంబర్ 21 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) విద్యార్థుల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహణ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, భద్రతా చర్యల్లో భాగంగా పోలీసులు రెండు ప్రధాన అంశాలపై దృష్టి సారించారు.1. కఠినమైన వాహన తనిఖీలు, మద్యం సేవించి నడిపే వారిపై చర్యలు:జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) డా. జానకి షర్మిల (ఐపీఎస్) ఆదేశాల మేరకు జిల్లా అంతటా వాహన తనిఖీలను మరింత కట్టుదిట్టం చేశారు. వాహనదారులు తప్పనిసరిగా చోదక అనుమతి పత్రం (డ్రైవింగ్ లైసెన్స్), వాహన రిజిస్ట్రేషన్ పత్రం (ఆర్‌సీ), భీమా పత్రం (ఇన్సూరెన్స్), కాలుష్య ధృవపత్రం (పొల్యూషన్ సర్టిఫికేట్) వంటి పత్రాలను తమ వద్ద ఉంచుకోవడం ముఖ్యమని ఆమె తెలిపారు. సరైన పత్రాలు లేని వాహనాలను స్వాధీనం (సీజ్) చేయడంతో పాటు, సంబంధిత వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.జిల్లాలో ఇటీవలి రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో, మద్యం తాగి వాహనం నడపడం తీవ్ర నేరమని, అలాంటి వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష చూపబోమని ఎస్పీ హెచ్చరించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే కేసులు నమోదు చేసి న్యాయస్థానం ద్వారా శిక్షలు, జరిమానాలు విధిస్తామని తెలిపారు.2. విద్యార్థులకు భద్రత, నేరాలపై అవగాహన:ఎస్పీ డా. జానకి షర్మిల (ఐపీఎస్) ఆదేశానుసారం, విద్యార్థుల భద్రతపై నిర్మల్ పోలీసులు విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సారంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చించోలి(బి) గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు షీ బృందం ( షీ టీం ), భరోసా కేంద్రం అధికారులు, సిబ్బంది కలిసి మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (ఏహెచ్‌టీయూ) ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అంతర్జాల నేరాలు (సైబర్ నేరాలు), చిన్న వయసులో వాహనం నడపడం (మైనర్ డ్రైవింగ్), లైంగిక నేరాల నుంచి పిల్లలను రక్షించే చట్టం (పోక్సో చట్టం), షీ బృందం పనితీరు, భరోసా కేంద్రం సేవలు, అంతర్జాల మోసాలు గురించి వివరించారు. మొబైల్‌లో తెలియని లింకులు, మోసపూరిత ఖాతాలు, డిజిటల్ వేధింపులు, అంతర్జాల వేధింపులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిరోధక చర్యలు, ఫిర్యాదు చేసే విధానం గురించి అవగాహన కల్పించారు.వేధింపులు (ఈవ్ టీజింగ్) నివారణ, బహిరంగ ప్రదేశాల్లో జరిగే వేధింపులను గుర్తించడం, వెంటనే స్పందించడం, డయల్ 100, షీ బృందం హెల్ప్‌లైన్ నంబర్లను ఎలా వినియోగించుకోవాలి అనే వివరాలను కూడా తెలియజేశారు.ఏ సమస్య వచ్చినా విద్యార్థులు భయపడకుండా వెంటనే డయల్ 100 ను సంప్రదించాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తనిఖీ అధికారి (ఇన్స్పెక్టర్) రవీందర్, ఉప తనిఖీ అధికారి (ఎస్ఐ) సుమాంజలి, షీ బృందం సిబ్బంది, భరోసా సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ముదిరాజుల జెండా ఆవిష్కరణ






నవంబర్ 21 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) ముదిరాజుల ఐక్యత చాటిన యువత, గ్రామ పెద్దలు నిర్మల్ జిల్లా, నర్సాపూర్ (జి) మండలం పరిధిలోని టెంబుర్ని గ్రామంలో ముదిరాజుల ఐక్యతకు ప్రతీకగా నిర్వహించిన జెండా పండుగ శుక్రవారం నాడు ఘనంగానిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో గ్రామస్తులు హాజరయ్యారు. ప్రముఖుల సందేశంఈ ఉత్సవంలో పలువురు ముదిరాజు నాయకులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. వీరిలో శంకర్ ముదిరాజ్, సంతోష్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, దత్తు ముదిరాజ్, నరేష్ ముదిరాజ్, సురేష్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.జెండా ఆవిష్కరణ అనంతరం నాయకులు మాట్లాడుతూ... ముదిరాజుల ఐక్యతను, సాంస్కృతిక వారసత్వంను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ముఖ్యంగా, యువత ఐకమత్యంతో, సంఘబలంతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. సంఘం యొక్క పరంపరాభివృద్ధికి అందరూ కృషి చేయాలని కోరారు.ముదిరాజుల సంఘం ఆధ్వర్యంలో గ గ్రామ ప్రజలంతా సంతోషకరమైన వాతావరణంలో, సంప్రదాయబద్ధంగా జెండా పండుగను జరుపుకొని ఐకమత్యాన్ని చాటారు.

# సీఎం పర్యటనకు ఏర్పాట్లు వేగవంతం



## - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ కొత్తగూడెం నవంబర్ 21 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా ఏర్పాట్ల పురోగతిని శుక్రవారం పరిశీలించి, వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.యూనివర్సిటీ ప్రాంగణం మొత్తం ముఖ్యమంత్రి పర్యటనకు అనుగుణంగా తీర్చిదిద్దే పనుల్ని కలెక్టర్ విభాగాల వారీగా పరిశీలిస్తూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆడిటోరియం, హాస్టల్ బ్లాక్, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లు, అంతర్గత రహదారుల మరమ్మత్తు, వంటి కీలక ప్రదేశాలను సందర్శించి, పనుల పురోగతిపై ఇంజనీరింగ్ మరియు యూనివర్సిటీ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రతీ పని వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆలస్యానికి కారణమయ్యే అంశాలు ఏవైనా ఉంటే వెంటనే నివేదించాలని, తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.యూనివర్సిటీ మొత్తం పరిశుభ్రత మరియు పచ్చదన సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ప్రతి విభాగాన్ని అందంగా మార్చేందుకు ఎంపీడీవోలను ప్రత్యేక విభాగాలకు కలెక్టర్ నియమించారు. గ్రౌండ్ లెవెలింగ్, మొక్కలు నాటడం, రోడ్ల పక్కన హార్టికల్చర్ పనులు, చెత్త తొలగింపు వంటి సుందరీకరణ కార్యక్రమాలు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన రోజున యూనివర్సిటీ ఒక ఆదర్శవంతమైన విద్యాసంస్థగా కనిపించాలనే లక్ష్యంతో పనుల్ని అమలు చేయాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఏలాంటి లోపాలు లేకుండా, ప్రణాళిక బద్ధంగా పని చేయాలన్న దిశగా విద్యుత్, నీటి వసతులు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, మీడియా ఏర్పాట్లు, వసతి సదుపాయాలు వంటి అన్ని విభాగాలు పరస్పరం సమన్వయంతో వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పర్యటన విజయవంతం కావాలంటే ప్రతి శాఖ సమిష్టిగా పనిచేయాలని, అన్ని ఏర్పాట్లు ప్రభుత్వ ప్రతిష్ఠకు తగ్గట్టుగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా పరిపాలన పూర్తిస్థాయి సమన్వయంతో పని చేసి, సకాలంలో అన్ని పనులు పూర్తి చేయాలని, ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ సుజాత, డిపిఓ అనూష, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాస్, ఎంపీడీవోలు కళాశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ

## - స్వల్ప గాయాలతో బయటపడ్డా వాహనా దారులు





బోనకల్ నవంబర్ 21 నిజం చెపుతాం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని వాహనదారులకు తీవ్ర గాయాలుఅయినా సంఘటన రావినూతల గ్రామంలో చోటుచేసుకుంది . స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలో రావినూతల గ్రామంలో రెండు ఎదురెదురూగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ప్రమాదవశాత్తు ఢీకొనగా ఇద్దరు ద్విచక్ర వాహనదారులు గాయాల పాలయ్యారు,అందులో ఒక్కరూ మాటూరు గ్రామానికి చెందిన చెందిన కంచ పోగు మనోజ్(25) ఖమ్మం నుండి ఇంటికి వెళు తుండగా రావినూతల సమీపంలో పెద్దబీరవల్లిగ్రామం నుండి ఎదురుగా వస్తున్న వాహనం పై రావినూతలకు చెందిన మిరియాల మధు (28) వాహనముకు ప్రమాదవశాత్తు ఢీకొని ఇద్దరు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి,వెంటనే 108 కి సమాచారం ఇవ్వగా 108 సిబ్బంది కోట భానుసుహాస్, మిడిదొడ్డి మిథున్ చక్రవర్తి తక్షణమే స్పందించి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్య సేవల కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఈ నెల 24న మాదిగ వనభోజన మహోత్సవమును విజయవంతం చేయండి

## - మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర ప్రచారకార్యదర్శి సిద్దెల.తిరుమలరావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కొత్తగూడెం నవంబర్ 21 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని, రామచంద్ర డిగ్రీ కాలేజీ ఎదురుగా ఉన్న మామిడి తోటలో ఈ నెల 24న జరుగు మాదిగ వనభోజనాలకు మాదిగలు అధిక సంఖ్యలో పాలుగొని విజయవంతం చేయాలని కోరుతూ పిలుపునిచ్చిన సిద్దెల తిరుమలరావు, మాదిగ మేధావులు,యువకులు, ఉద్యోగులు,విద్యార్థులు,మహిళలుఅధిక సంఖ్యలో పాలుగొని మాదిగ వనభోజనాలను విజయవంతం చేయాలని కోరినారు.

# జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ను సన్మానించిన బీసీ సమాజ్ నాయకులు

జడ్చర్ల నవంబర్ 21 (నిజం చెపుతాం) జయప్రకాష్ నారాయణ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రతిష్టాత్మకమైన టీసీఎస్ ఐయాన్ కంపెనీతో ఉద్యోగాల కల్పన కోసం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంగా కళాశాల చైర్మన్ కేఎస్ రవికుమార్ గారిని ధర్మాపూర్ లోని కళాశాలలో సన్మానించిన బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మొదల శ్రీనివాస్ సాగర్.ఉద్యోగాల కల్ప న కోసం రాష్ట్రంలోనే మొదటి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల, యు జి సి అటానమస్ సంస్థ అయిన జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల టీసీఎస్ ఐయాన్ తో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం మహబూబ్ నగర్ జిల్లాకే గర్వకారణమని శ్రీనివాస్ సాగర్ అన్నారు..ప్రతి సంవత్సరం దాదాపు 100 మంది విద్యార్థులు ఒక్క ఈ కంపెనీలోనే ఉద్యోగాలు పొందేందుకు అవకాశాలు ఉండడం నిజంగా విద్యార్థుల భవిష్యత్తుకు ఇదొక మంచి శుభ పరిణామన్నారు.. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ నియోజకవర్గ కన్వీనర్ దుర్గేష్, బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యువజన అధ్యక్షుడు పాలమూర్ వెంకటేష్ గౌడ్, దేవరకద్ర నియోజకవర్గ బీసీ సమాజ్ కన్వీనర్ శేఖర్, బీసీ సమాజ్ భూత్పూర్ మండల కన్వీనర్ డి.ఆంజనేయులు సాగర్, పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి సుకుమార్ బీసీ సమాజ్ నాయకులు వేణుగోపాల్ గౌడ్, అనిల్ గౌడ్,ఎం.చక్రి తదితరులు పాల్గొన్నారు..



# పారిశ్రామికవేత్తలు జెమ్(గవర్నమెంట్ మార్కెట్ ప్లేస్)లో నమోదు చేసుకోవాలి

## - జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్



రామగుండం నవంబర్ 21,( నిజం న్యూస్)పారిశ్రామికవేత్తలు జెమ్ లో నమోదు చేసుకోవాలని,జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్ అన్నారు.శుక్రవారం ఎంటర్ ప్రైనూర్ డెవలప్ మెంట్ సెల్ (ఈ డి సి), పెద్దపల్లి ఆధ్వర్యంలో.. జెమ్ (గవర్నమెంట్ మార్కెట్ ప్లేస్),ముద్ర లోన్స్ ఇతర ఎం ఎస్ ఎం ఈ పథకాల పై పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయం నందు నిర్వహించిన అవగాహన సమావేశం లో..జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్ పాల్గొన్నారు.జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్ మాట్లాడుతూ, కొనుగోలు విధానాలలో జెమ్ ప్లాట్ ఫామ్ ప్రాధాన్యత ను వివరిస్తూ,స్థానిక పారిశ్రామికవేత్తలు తప్పనిసరిగా..జెమ్ లో నమోదు చేసుకోవాలని సూచించారు.భాస్కర్,క్రెడిట్ మేనేజర్,యూనియన్ బ్యాంక్ ముద్ర, నారీ శక్తి వివిధ ఎం ఎస్ ఎం ఈ రుణ పథకాలపై అవగాహన కల్పించారు.ఏ.సంతోష్,ఎన్.సి.అర్ హెచ్ ఆర్ డి ఫ్యాకల్టీ,జి.కిషన్ జెమ్ రిజిస్ట్రేషన్, బిడ్డింగ్ ప్రాసెస్,విక్రేత బాధ్యతలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాన్ని పి.హరీష్,మేనేజర్,(వీడిసి) జి.రవికుమార్,అసిస్టెంట్ మేనేజర్ (ఇడిసి) సమన్వయం చేశారు.జిల్లాలోని ప్రస్తుత పారిశ్రామికవేత్తలకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

# జీవితంపై,విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్న యువకుడు

రామగుండం నవంబర్ 21, (నిజం న్యూస్) గోదావరిఖని గౌతమీ నగర్ చెందిన,తిరువీధి శ్యాముల్ కిరణ్ (21) సమీపంలోని రైల్వే ట్రాక్ గూడ్స్ ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు,ఎన్టిపిసి ఎస్ ఐ ఉదయ్ కిరణ్ శుక్రవారం తెలిపారు.ఐటిఐ చదువుతున్న అతడు చదువు మధ్యలో.. మానేయడంతో తల్లిదండ్రులు మందలించారు.దీంతో జీవితంపై విరక్తి చెంది, గురువారం ఇంటి నుండి బయటకు వెళ్లి, శుక్రవారం గౌతమీ నగర్ ట్రాక్ పై విగత జీవిగా పడి ఉన్నాడు. మృతుని తండ్రి కొండలరావు ఫిర్యాదు మేరకు,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు..ఎస్ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు.

# ఘనంగా మత్స్య కారుల దినోత్సవం



జడ్చర్ల నవంబర్ 21, (నిజం చెపుతాం) ప్రపంచం మత్స్యకారుల దినోత్సవ సందర్భంగా బూరెడ్డిపల్లి మత్స్య సహకార సంఘంలి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత ముదిరాజ్ పాల్గొని మత్స్య కారుల దినోత్సవం కేక్ కట్ చేసి మత్స్యకారులకు శుభాకాంక్షలు తెలిపారు అదేవిదంగా సంఘం కార్యాలయం కు భూమి పూజచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు నర్సిములు ముదిరాజ్, మాజీ సర్పంచ్ లు వెంకటేష్, సత్యయ్య, పిఏసిఎస్ చైర్మెన్ మల్లేష్ ముదిరాజ్, సంఘం ఉపాధ్యక్షులు రంగయ్య ముదిరాజ్, కార్యదర్శి ఆంజనేయులు ముదిరాజ్ డైరెక్టర్లు రాము ముదిరాజ్, కాశన్న ముదిరాజ్, ముదిరాజ్ సోదరులు శివ, ఆంజనేయులు, నర్సిములు, రమేష్, రవి, బాలకృష్ణ, సాయిలు, రవికుమార్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారూ

# రాత్రికి రాత్రి 42 గుడులను కూల్చివేశారు

## - బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి



రామగుండం నవంబర్ 21, (నిజం న్యూస్)రామగుండం రాత్రికి రాత్రే,నలభై రెండు పోచమ్మ గుడులను కూల్చడం అవివేకమని,రామగుండం ఎమ్మెల్యే పై భారతీయ రాష్ట్ర సమితి,రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆరోపించారు.శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ... రామగుండంలో..ఇష్టం ఉన్నట్లు గుడులను కూలగొట్టడం తప్ప,వేరే అభివృద్ధి ఏం జరగలేదు అని అన్నారు.రామగుండం ఎమ్మెల్యే అరాచకాలను చట్టం ముందు ఉంచుతామని,ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరించడం,పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం,పద్ధతి మార్చుకోవాలన్నారు. ఇకముందు అరాచక పనులు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.డబ్బులు దండుకోవడం,స్కాములు చేయడం,ఇండ్లను కూల్చడం,గుడిలను కూల్చడం పరిపాలన కాదన్నారు.ప్రజలకు ఉపయోగ పనులు చేయాలన్నారు.అక్రమాలు చేసి, తప్పించుకోలేరన్నారు. అన్యాయాలు చేసినవారు ఎక్కడ ఉన్న,దాక్కున్న చట్టం ముందు దోషులుగా నిలబడతారన్నారు. రామగుండం నియోజకవర్గంలో..మూడు లక్షల మంది ఉన్నారని వారికి ఉపయోగ పనులు చేయాలని హితవు పలికారు.ఈ విలేకరుల సమావేశంలో..బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ ఐత శివ కుమార్,మెరుగు చంద్రమొగిలి,కృష్ణ స్వామి,పొలాడి శ్రీనివాస్ రావు,అనుముల కళావతి,పరుశ స్వాతి,మడిశెట్టి రవీందర్,అల్లి గణేష్, బూరుగు వంశీక్రిష్ణ, బోట్ల పోషం,రొడ్డ సంపత్,నడిపల్లి సాయి,గొర్రె శంకర్,గొర్రె నర్సింగ్,పోయిల రవి, అంగోత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతి ఇవ్వడం కక్ష పూరిత చర్యల్లో భాగమే మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య



జడ్చర్ల నవంబర్ 21 (నిజం చెపుతాం) రేవంత్ రెడ్డి ప్రశ్నించే గొంతుకలను అణచివేసే కుట్రచేస్తున్నాడుతెలంగాణలో తాజా పరిణామాల పైన కేటీఆర్ %ఆ% వారి కుటుంబంపై కక్షసాధింపు రాజకీయాలు పరాకాష్టకు చేరాయి కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాను, తెలంగాణలో రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ప్రశ్నించే గొంతులను సీఎం రేవంత్ నొక్కుతున్నారంటి. ఫార్ములా ఈరేస్ విషయంలో రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం కోడిగుడ్డుపై ఈకలు పీకుతుంది. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి రాక్షసానందం పొందటం అప్రజాస్వామికములి. స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాజకీయ లబ్ది పొందేందుకు చేస్తున్న బడా బాయ్ చోటా బాయ్ బీజేపీ కాంగ్రెస్ చిల్లర డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారులి, అక్రమ కేసులతో కేటీఆర్, బీఆర్ఎస్ నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరని పేర్కొంటున్న. కేటీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందిలి, రేవంత్ రెడ్డి దుర్మార్గమైన వైఖరిని న్యాయపరంగా ఎదుర్కొంటామని స్పష్టం చేస్తున్న,నాయస్థానాలమీద మాకుపూర్తి నమ్మకముంది ఫార్ములా ఈ రేసు పారదర్శకతతో నిర్వహించి, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచిన ఫార్ములా ఈ రేసు విషయంలో కేటీఆర్‌ను ఇరికించడం అన్యాయం,కేటీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు ఎత్తి చూపుతున్నందుకు, స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది కోసమే కేటీఆర్‌పై కుట్ర చేస్తున్నారు ,ఎన్ని కేసులు పెట్టినాలి, ఎన్ని కుట్రలు చేసినా ప్రజల తరఫున పోరాడుతూనే ఉంటాములి .

# మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్



తొర్రూరు నవంబర్ 21(నిజం చెపుతాం) యతి రాజారావు పార్క్ ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ కు ఇచ్చారు కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించి నా వాకర్స్ యతి రాజారావు పార్కులోని జిమ్ లోనే కొన్ని పరికరాలు టాయిలెట్స్ పాడైపోయి ఉన్నాయి వాటిని తొందరగా రిపేర్ చేయించి వాకర్స్కు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు స్పందించిన కమిషనర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు రు కమిషనర్ను కలిసిన వారిలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి రవీందర్ కార్యదర్శి ఎక్కడి నాగిరెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ కాపటి మంగమ్మ సలహాదారులు బోడ బాలాజీ రాయిశెట్టి వెంకన్న సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి సోమ రాములు మూడం సోమనర్సయ్య తాళ్లపల్లి బిక్షపతి నరేష్ రాము తదితరులు పాల్గొన్నారు.

# విలేకర్‌పై తప్పుడు ఆరోపణలు-పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

తొర్రూర్ నవంబర్ 21(నిజం చెప్పుతాం) మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో ముగ్గురు అన్నదమ్ముల మధ్య జరిగిన పంచాయతీ వ్యవహారంలో తాను ఎలాంటి జోక్యం చేసుకోలేదని, తనపై ₹5,000 అడిగాడనే తప్పుడు ఆరోపణలు పూర్తిగా అసత్యమని పేర్కొంటూ రిపోర్టర్ వి,మహేష్ అధికారికంగా ఫిర్యాదు చేసిన ఘటన చోటుచేసుకుంది.మంగళపల్లి ప్రసాద్ యాకాంత లు విలేకర్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రజలలో అవమాన పరుస్తూ విలేఖరి పేరును దుర్వినియోగం చేస్తున్నాడని భావించి, సంబంధిత ఆధారాలతో తొర్రూరు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించినట్లు మహేష్ తెలిపారు.విలేకర్లను లక్ష్యంగా చేసుకుని ఇలా తప్పుడు ఆరోపణలు చేయడం తీవ్రంగా తప్పు అని, నిజాలు బయటకు రావడానికి పోలీస్ వ్యవస్థ సరైన దర్యాప్తు చేయాలని మహేష్ డిమాండ్ చేశారు.పత్రికారంగం ప్రజల కోసం పనిచేసే రంగమని,



విలేకర్లపై ఇలా అవాస్తవ ఆరోపణలు చేయడం పత్రికార అభ్యున్నతికి ముప్పు అని స్థానిక పాత్రికేయ సంఘాలు ఐక్యంగా స్పందిస్తున్నాయి.పోలీసులు ఈ ఫిర్యాదును నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.

# విద్యార్థి దశ నుండే శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**- ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజేందర్ రెడ్డి , ఎం ఈ ఓ బుచ్చయ్య**

తొర్రూరు నవంబర్ 21(నిజం చెప్పుతాం) విద్యార్థి దశనుండే పిల్లలు శాస్త్రీయంగా ఆలోచిస్తూ తార్కిక మరియు వివేచన జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రముఖ వైద్యులు లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ రాజేందర్ రెడ్డి తొర్రూరు మండల విద్యాశాఖాధికారి మహంకాళి బుచ్చయ్య అన్నారు , జనవిజ్ఞాన వేదిక తొర్రూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను స్థానిక జెడ్పిహెచ్ఎస్ తొర్రూరు హైస్కూల్ లో నిర్వహించారు ఈ పోటీలలో మండలంలోని వివిధ ప్రభుత్వ ,రెసిడెన్షియల్ మరియు ప్రైవేట్ పాఠశాల నుండి 21 టీంలు పాల్గొన్నాయిఈ సందర్భంగా జెవివి మండల అధ్యక్షులు తాళ్ల పెల్లి రమేష్ అధ్యక్షతనమండల అధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు రాయి పెల్లి యాకయ్య సమన్వయంతో జరిగిన ప్రశ్నాపత్రాల ఆవిష్కరణలో మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జల్లా లక్ష్మీనారాయణ ఛాంబర్ ఆ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ మరియు విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రధానోత్సవం లో లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి ఎం ఈ ఓ బుచ్చయ్య ముఖ్యఅతిదులు గా పాల్గొని బహుమతులు మెమొంటో మరియు ప్రశంస పత్రాలు విద్యార్థులకు అందించారు ఈ సందర్భంగా డాక్టర్ రాజేందర్ రెడ్డి బుచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టపడి చదవాలని ప్రతి ఒక్కరు కూడా చెకుముకి రాయి లాగా తారాజువ్వలను వెదజల్లుతూ చీకటిని తొలగించుకుని అనగా అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానం వైపు అడుగులు వేయాలని అందుకు అక్షరమే సరైన ఆయుధమని అన్నారు అదేవిధంగా ప్రతి ఒక్కరూ వారు చదువుకున్న పాఠశాలకు అతిధి గా వెళ్ళగలిగినప్పుడు జీవితంలో సక్సెస్ అయినట్లుగా భావించాలని పిల్లలను బాగా మోటివేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో హరిపిరాల గెజెటెడ్ ప్రధానోపాధ్యాయులు బి. వెంకటేశ్వరరావు,తొర్రుర్ పాఠశాల ,ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బ్రహ్మానంద రెడ్డి కార్యక్రమ సమన్వయకర్త జే వి వి జిల్లా ఉపాధ్యక్షులురాయిపెల్లి యాకయ్య జే వి విజిల్లా ఉపాధ్యక్షులు కొండం వసుందర్ , మండల ప్రధాన కార్యదర్శి కోటగిరి కుమార్ చెకుముకి కన్వీనర్ పులి ముత్తిలింగం శ్రీధర్ రెడ్డి,కోశాధికారి ఎద్దు వెంకన్న జెవివి బాధ్యులు జ్యోతి, రేణుకా దేవి, లింగమూర్తి బ్రహ్మానందరెడ్డి సుధకారాచారీ , ప్రేమలత, ఓంప్రకాష్, కిశోర్, మధు,లింగన్న,వెంకన్నతో పాటుగా వివిధ పాఠశాలల ఉపాధ్యా యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# తల్లిదండ్రుల ఆశయాలను సామాజిక సేవ లక్ష్యం నెరవేర్చడంమే నా ప్రధాన లక్ష్యం

**- గావత్ రామ్ సింగ్ వెల్లడి.**

గార్ల, నవంబర్ 21, నిజం న్యూస్: - గార్ల మండలం పెద్ద కిష్టాపురం గ్రామపంచాయతీ అయినటువంటి నవంబర్ 21న జరిగిన గ్రామసభలో పెద్ద కృష్ణాపురం, నివాసి, సామాజిక కార్యకర్త, తన ఉద్యోగ బాధ్యతలు అనంతరం తన తల్లిదండ్రులు రాజకీయాల్లో అనేక ఆటుపోట్లు మరియు ప్రజాసేవలో పాల్గొన్నందున, వారి ఆశయాలను నెరవేర్చడమే సామాజిక లక్ష్యం అని, ఉద్యోగ బాధ్యతలు అనంతరం అనేక సేవా కార్యక్రమాలు చెప్పుకోదగ్గవి చేస్తున్న గంగావత్ కిస్టు మరియు తారాబాయి కుమారుడు గ్రామపంచాయతీకి అనుకున్న విధంగా నిధులు రాక పోయే సరికి, మోటార్ రిపేర్స్, డీజిల్, జిరాక్స్ మిషన్, ఆఫీస్ స్టేషనరీ, వర్కర్ల జీవిత బీమా, తదితర అభివృద్ధి కుంటుపడుతున్న దృష్ట్యా తనవంతుగా అభివృద్ధి ప్రదాత గంగావత్ రామ్ సింగ్ నాయక్, పెద్ద కిష్టాపురం గ్రామపంచాయతీ లో జరిగిన వంటి అభివృద్ధి కార్యక్రమాలకు ఈరోజు వరకు మొత్తం లక్ష నలభై రెండువేల రూపాయలను గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామసభలో స్పెషల్ ఆఫీసర్ మరియు పంచాయతీ సెక్రెటరీ భుక్య వెంకటేశ్వర్లు, (వెంకటేష్) ప్రజల ముందు, అభివృద్ధి కార్యక్రమాలు జరిగినటువంటి, వాటికి ప్రజల ముందు తెలియపరచడం జరిగింది. మరియు అలానే రాతపూర్వకంగా డొనేషన్ గా ఇస్తానని హామీ ఇచ్చి



రాతపూర్వకంగా వ్రాసి ఇవ్వడం జరిగినది. ఈ విధంగా ఉద్యోగ బాధ్యతలు తర్వాత అనేక సేవా కార్యక్రమాలు పేద ప్రజలు పడుతున్న ఎంతోమందికి నిత్యం సేవా కార్యక్రమాల్ని చేస్తూ పదిమందికి ఆదర్శంగా నిలుస్తున్న మానవతా దృష్టితో ప్రతి ఒక్కరూ వారి వంతుగా కర్తవ్యాంగ వీలున్నంతవరకు సేవ చేయాలని ఆ విధంగా ప్రతి రాజకీయ నాయకులు పెద్దలు పుర ప్రముఖులు వారి వంతుగా కృషి చేస్తేనే గ్రామాల దేశ అభివృద్ధి అవుతుందని రాంసింగ్ తెలిపారు. ఈ విధంగా చేస్తున్న రామ్ సింగ్ కు పలువురు సామాజిక కార్యకర్తలు సోషల్ వర్కర్స్ పలువురు పెద్దలు అభిమానులు అభినందనలు తెలిపారు.

# గార్లలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెక్ ముఖి టాలెంట్ టెస్ట్ లు

**- పలువురు అభినందనలు.**

గార్ల, నవంబర్ 21, నిజం న్యూస్: - జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గార్ల మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ కార్యక్రమంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాల లో నవంబర్ 21 నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రధాన ఉపాధ్యాయులు డి, సత్యనారాయణ అధ్యక్షత వహించినారు. ఇందులో భాగంగా జె వి వి, మండల అధ్యక్షులు ఎం సుందర్ కుమార్ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరియు విద్యార్థులలో వివేచన విచక్షణ హేతుబద్ధ ఆలోచనలు మరియు పరిశోధన శక్తి పెంపొందించుటకు ఉపయోగపడుతుంది అదేవిధంగా పిల్లలలో సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి టెస్టులు చాలా ఉపయోగపడతాయి మండల విద్యాశాఖ అధికారి ఎం వీరభద్ర రావు ప్రశ్న పత్రాలను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఏం,శివ కాంప్లెక్స్ హెచ్ఎం ఎస్ వెంకటేశ్వర్లు ముల్కనూర్ హెచ్ఎం ఎస్ శ్రీనివాసులు టి టి ఎఫ్



అధ్యక్షులు వీరు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బద్రు పి ఆర్ టి యు నాయకులు రమేష్ మరియు సురేందర్ రెడ్డి నాయకులు వెంకట్ రెడ్డి సీనియర్ సిటిజన్ అప్పయ్య యుటిఎఫ్ నాయకులు షరీఫ్ వివిధ పాఠశాల నుంచి వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయుని ఉ పాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.తదనంతరము విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగినట్లు సుందర్ తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 21(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కలను భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల వల్ల పేద ప్రజలుకు కొంత వరకు ఆర్థికంగా లాభం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ భువనగిరి మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబురావు,బండాసోమారం మాజీ సర్పంచ్ ననం కృష్ణ,చిక్కుల



వెంకటేష్,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గున్నారు.

# దేవుడు లేనిదే ఈ సృష్టి లేదు

**- భీమిడి ప్రదీప్ జీ-ప్రణతి దంపతులు**

చౌటుప్పల్,నవంబర్21(నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల కేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో శుక్రవారం మాలాధారణ వేసుకున్న అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాదం వితరన బీమిడి ప్రదీప్ జీ-ప్రణతి, దంపతులు వారి కుమారుడు అభినవ కార్తికేయ,కూతురు హరిణి బాయి,అమ్మ నర్సమ్మ, మరియు కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా అన్నదాన ప్రభు మాట్లాడుతూ.. దేవుని మహిమ లేనిదే ఈ జగత్ లేదు,పంచ భూతలను ఆ దేవుడే మానవ మనుగడ కోసం సృష్టించినాడు.సకలచర జీవులు మరియు పకృతిలో ఆ భగవంతుడు ఉన్నాడు.వాటిని మనము కాపాడుకుంటే మానవ మనుగడ కొనసాగుతది.లేదంటే వినాశనం తప్పదు.అందుకే ప్రతి మనిషిని,ప్రతి ప్రాణిని, పకృతిని ప్రేమగా అందరించాలన్నాడు.అయ్యప్ప అనుగ్రహం సకలక్షర జీవరాశులపై ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి,వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి,ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి,గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,చెన్నగోని అంజయ్య గౌడ్,కంచరకుంట్ల వెంకటరెడ్డి,ఉప్పు ఆంజనేయులు,తిరందస్ జగన్నాథం,ఉష్కాగుల





నాగరాజు,కుంటల శశికాంత్,పాశం కృష్ణ,కొండమడుగు శ్రవణ్,అల్లి కృష్ణ,అమృతం అశోక్,గణేష్,ఎర్ర విక్రమ్,నరహరి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఆలోచన ద్వారా నవ భారతాన్ని నిర్మించుకుందాం

**- లీడ్ టు డే చేంజ్ టుమారో అనే లక్ష్యంతో ఈతరం యువత ముందుకు వెళ్ళాలి..**

**- ఆర్.కె హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ చావా రాజ్ కుమార్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 21(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో యాంగ్ ఇండియా యంగ్ లీడర్షిప్ "వన్ స్టాప్ సొల్యూషన్ ఫర్ యూత్"ఎన్జీవో ఆర్గనైజేషన్ 13వ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చావా రాజ్ కుమార్ మాట్లాడుతూ...లీడ్ టు డే చేంజ్ టుమారో అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న సంస్థ,యువత శక్తి ద్వారా నవ భారతాన్ని నిర్మించవచ్చు అని మీ ఆలోచనలు సకారం చేసే ఇది ఒక చర్చ వేదిక యంగ్ ఇండియా యంగ్ లీడర్షిప్ కొత్తగా ఆలోచించండి నవకల్పన లు సృష్టించండి మీ ఆశయానికి మేము దిక్సూచి అవుతాం అని ఈనాటి యువతకు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా




విచ్చేసిన కళాశాల గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ...కొత్తగా ఆలోచించండి కొత్త తరానికీ మార్గాన్ని ఇవ్వండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మహేశ్వర్ గౌడ్,వైస్ ప్రెసిడెంట్ అంభోజు మల్లేశం,జాయింట్ సెక్రెటరీ యేంపాల కొండల్ రెడ్డి,ట్రెజరీ వెంకట్ రాజు గౌడ్,జాయింట్ డైరెక్టర్ శ్రవణ్ కుమార్,గాజుల వెంకటేష్ గౌడ్,శ్రవణ్ రెడ్డి,సంపత్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలదారులకు నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

చౌటుప్పల్,నవంబర్21 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమములో బాగంగా అయ్యప్ప స్వామి మలాదరులకు నిత్య అన్నదానం కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది.12వ రోజైన శుక్రవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని పబ్బు రవీందర్ గౌడ్- ధనమ్మ దంపతులు వారి కుమారుడు విహాన్ రిత్విక్ గౌడ్ లుస్వాములకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద కార్యక్రమము నిర్వహించడం వారి పూర్వ జన్మ సుప్రుతం అని,వారి అదృష్టంగా భావించారు.వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలని,అయురారోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు మరియు శివదీక్ష మాలదారులు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్,సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్,కళ్ళెం నాగరాజు గౌడ్,చెవగొని మహేష్ గౌడ్,వరగంటి వెంకటేష్



గౌడ్,స్వాములు మార్గం శేఖర్ యాదవ్,అందొజు సన్నిధ్ చారి,పోల్దాస్ రాజు,చెరుకు రాము గౌడ్,దాసరి మురళి స్వామి, చెవగొని గణేష్ గౌడ్,బందారపు శివ గౌడ్,చెరుకు చైతన్య,తోర్పునూరి సాయి, సాయిలు గౌడ్,శివ ప్రసాద్ గౌడ్,ఉష్కాగుల శ్రీశైలం గౌడ్,కల్యాణ్ స్వామి మరియు ఆలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి,ఆలయం కమిటి సభ్యులు,చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసర రాజకీయ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే అండర్ పాస్‌ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలనీ బిజెపి డిమాండ్





ఆలేరు నవంబర్ 21 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని గుండ్లగూడెం రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ డిమాండ్ చేశారు.బీజేపీ ఆలేరు మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి అధ్యక్షతన శుక్రవారం గుండ్లగూడెం గేటు వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో ఆయన ముఖ్య అతిథిగా అశోక్ గౌడ్ హాజరై మాట్లాడుతూ గుండ్లగూడెం,శివలాల్ తండా,పటేల్ గూడెం,శ్రీనివాసపురం గ్రామాల్లో దాదాపు 8 వేల మంది ప్రజలు నివసిస్తున్నారని,వారందరూ విద్య,వైద్యం,ఉద్యోగాలు,రోజువారీ పనుల కోసం ఈ గేటును ఉపయోగించాల్సి వస్తుందని తెలిపారు.ప్రతి పది నిమిషాలకు రైల్వే గేటు మూసివేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,అత్యవసర వైద్య పరిస్థితుల్లో కూడా అనేక ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయని చెప్పారు.రైల్వే అండర్ పాస్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే నిధులు మంజూరు చేసినప్పటికీ,రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పనులు ముందుకు సాగడం లేదని ఆయన విమర్శించారు.స్థానిక ఎమ్మెల్యే,ఎంపీలు చొరవ చూపి వెంటనే అండర్ పాస్ నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ నిరాహార దీక్షకు గుండ్లగూడెం బి.ఆర్.ఎస్ మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి,విజయ్ శేఖర్ తదితరులు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రంలో జిల్లా కార్యదర్శి కమిటీ కారి కృష్ణ,పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్,జిల్లా కౌన్సిల్ సభ్యుడు వద్దేమాన్ నరేందర్,ప్రధాన కార్యదర్శిలు శేషత్వం,అమరేందర్,సుంకర సృజన్,ఏలగల వెంకటేష్,తునికి దశరథ,కంతుల శంకర్,బూత్ అధ్యక్షులు మైదం రాంప్రసాద్, గాద వాసు,నవీన్,కార్యదర్శులు కట్ట అమరేందర్ రెడ్డి,బైరి మహేందర్ గౌడ్,నాయకులు వడ్డేపల్లి కిషన్,కోల నరేష్,గిరిపోయిన పరుశు రాములు,నరసింహారెడ్డి,పూల హనుమంతు,జాలపు రాజిరెడ్డి,కళ్లెపు మధు తోపాటు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

డిండి నవంబర్ 21 నిజంచెపుతాం: డిండి మండల తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్)మహాసభలను జడ్.పి.హెచ్.ఎస్ డిండి యందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మరియు రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్ నల్ల నరసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న డి ఏ లను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. ప్రధాన కార్యదర్శి పెరుమల వెంకటేశం మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని మోడల్ స్కూల్ టీచర్లకు వేతనాలను చెల్లించాలని వారు కోరారు. మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా గంధ మల్ల రామారావు ప్రధాన కార్యదర్శిగా నా రోజు పవన్, ఉపాధ్యక్షులుగా కే హరిలాల్, ఎం సుజాత కోశాధికారిగా సిహెచ్ రాంబాబు, సోషల్ మీడియా కన్వీనర్ గా సిహెచ్ సందీప్, కేజీవీబీ కన్వీనర్గా మహమ్మద్ ఖాజా రహమతుల్లా లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.


డిండి మండల టి ఎస్ యు టి ఎఫ్ కార్యవర్గం

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 21 (నిజం చెపుతాం)మణిగిల్ల గ్రామానికి చెందిన చెవ్వ శివా యాదవ్,రాము యాదవ్ గార్ల ఇండ్ల భూమి పూజలకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తిచేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మణిగిల్ల తిరుపతి రెడ్డి, రఘు ప్రసాద్ , వెంకటస్వామి, మద్దిలేటి, నరసింహారెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు , మండల కాంగ్రెస్ నాయకులు, మణిగిల గ్రామ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి






**- శ్రీమతి వి.రజని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్.**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 21 (నిజం చెపుతాం)విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, దగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు పెద్దదగడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి గారు మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు తీసుకోవడం వలన మేధోపరమైన ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని తెలియజేశారు. మాదకద్రవ్యాలను విక్రయించడం, కొనుగోలు చేయడం చట్ట వ్యతిరేకమని తెలియజేశారు. మోటార్ వెహికల్ యాక్ట్, పోక్సో యాక్ట్,బాల్యవివాహాల నిర్మూలన చట్టం, ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం, బాల కార్మికుల చట్టం, సీనియర్ సిటిజన్ యాక్ట్, మరియు ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు విద్యార్థులు, పాల్గొన్నారు.

# పీర్లగుట్టపై కమ్యూనికేషన్ రిపీటర్ భవన నిర్మాణానికి శ్రీకారం





**- వనపర్తి శాసనసభ్యులు తూడి మెఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 21 (నిజం చెపుతాం)వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, జిల్లా ఎస్పీ గిరిధర్ చేతుల మీదుగా భూమిపూజ.పోలీసింగ్ను సాంకేతికంగా మరింత మెరుగుపరచడానికి వనపర్తి జిల్లాలో మరో ముఖ్యమైన అడుగు పడింది. తెలంగాణ పోలీస్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ నిధులతో రూ.72 లక్షల వ్యయంతో నిర్మించనున్న "పోలీస్ కమ్యూనికేషన్ రిపీటర్ నూతన భవనం" భూమిపూజ కార్యక్రమం శుక్రవారం ఉదయం పీర్లగుట్టలో నిర్వహించిన జిల్లా పోలీసుశాఖ ఈ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు శ్రీ తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ సురభి, ఐఏఎస్, జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్, ఐపీఎస్ గార్లు ముఖ్య అతిథులుగా పాల్గొని కలిసి శంకుస్థాపన చేశారు.పోలీసు కమ్యూనికేషన్ అనేది శాంతి భద్రతల పరిరక్షణలో అత్యంత కీలకమైన విభాగమని అధికారులు వివరించారు. జిల్లాలోని పలు దూరప్రాంతాలు, అటవీ ప్రాంతాలలో సిగ్నల్ సమస్యలను అధిగమించడానికి మరియు అత్యవసర పరిస్థితుల్లో కమ్యూనికేషన్ స్పష్టతను పెంచడానికి ఈ రిపీటర్ భవనం అత్యంత మద్దతునిస్తుందని ఎస్పీ తెలిపారు.టెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అత్యాధునిక సాంకేతికతతో రూపొందిస్తున్న ఈ భవనం పూర్తి స్థాయి రేడియో కమ్యూనికేషన్ కవరేజ్ మెరుగుపరచి, పోలీసులు స్పందించే వేగాన్ని గణనీయంగా పెంచుతుందని అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో ప్రజలకు మరింత భద్రతను అందించడానికి పోలీస్ విభాగంలో ఆధునిక సదుపాయాలు అవసరం. రూ.72 లక్షల వ్యయంతో కమ్యూనికేషన్ రిపీటర్ భవనం నిర్మాణం ప్రారంభమవడం వనపర్తికి ఒక గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. ఈ వసతి ద్వారా పోలీసులు వేగవంతంగా స్పందించి ప్రజలకు దగ్గరవుతారు. అభివృద్ధి ప్రతిచోటా కనిపించేలా ప్రయత్నాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే తెలిపారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలీసింగ్‌లో కమ్యూనికేషన్ వ్యవస్థ బలంగా ఉండటం అత్యంత అవసరం. తెలంగాణ పోలీసు హౌసింగ్ బోర్డు వల్ల దీనికి మరింత బలం లభిస్తోంది. పీర్లగుట్టపై నిర్మించబడుతున్న ఈ రిపీటర్ భవనం జిల్లా మొత్తం కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌ను ఆధునికీకరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అత్యవసర సేవల్లో ఇది మరింత వేగాన్ని, ప్రజా భద్రతలో అధిక నాణ్యతను తీసుకొస్తుందని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ కమ్యూనికేషన్ అనేది శాంతి భద్రతల యొక్క మూలాధారం. వనపర్తి పోలీసింగ్‌ను కొత్త స్థాయికి తీసుకెళ్లడానికి ఈ రిపీటర్ నూతన భవనం భారీ మార్పును తీసుకువస్తుంది. తెలంగాణ పోలీసు హౌసింగ్ బోర్డు అందించిన 72 లక్షల నిధులు జిల్లా పోలీసింగ్‌కు సాంకేతికంగా బలాన్నిస్తాయి. ప్రజలకు మరింత చేరువగా, వేగంగా సేవలందించడానికి ఈ ప్రాజెక్ట్ ఒక కీలక మైలురాయని ఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు,శిక్షణ డిప్యూటీ కలెక్టర్,శ్రావ్య, మార్కెట్ కమిటీ చైర్మన్, శ్రీనివాస్ గౌడ్, వనపర్తి సిఐ, కృష్ణయ్య, కొత్తకోట సిఐ, రాంబాబు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్,, వనపర్తి ఎమ్మార్వో, రమేష్ రెడ్డి, పోలీస్ హౌసింగ్ ఎఈ, అనిల్ శాస్త్రి, పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాల కీర్తిపతాక ఎగురవేసిన ధరణి

మహబూబాబాద్,21,నవంబర్, టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్)మహబూబాబాద్ లోని జిల్లా గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోర్టులను నిర్వహించారు ఈ పోటీలో కృష్ణవేణి పాఠశాల విద్యార్థిని ఎన్. ధరణి కు చిత్రలేఖన పోటీలో జిల్లా ప్రథమ బహుమతిని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా అందుకుంది . ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించినటువంటి అభినందన సభలో స్కూల్ ప్రిన్సిపాల్ పురం భూపాల్ రెడ్డి మాట్లాడుతూ మన పాఠశాల విద్యార్థులు చదువులోనే కాకుండా, క్రీడలలో, కంపిటేషన్ పోటీలలో కూడా చక్కటి నైపుణ్యా న్ని మా ఉపాధ్యాయ బృందం అందిస్తుందని, మరెన్నో ఇంకా విద్యార్థులు సాదించాలి అని తెలిపారు ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆవుల శ్రీనివాసు మరియు వైస్ ప్రిన్సిపల్ ప్రీతి రెడ్డి, ఇంకా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# భూదాన్ పోచంపల్లి చేనేత శాఖకు రూ.33 కోట్లు విడుదల!

భూదాన్ పోచంపల్లి,నవంబర్ 21(నిజం చెపుతాం):- రాష్ట్ర ప్రభుత్వం చేనేత శాఖకు రూ.33 కోట్లు విడుదల చేయడం పట్ల పోచంపల్లి చేనేత నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ నిధుల విడుదల కారణంగా చేనేత రంగం మరింత బలోపేతం అవుతుందని,కార్మికులకు చేయూత లభిస్తుందని వారు అభిప్రాయపడ్డారు.అంకం పాండు మాట్లాడుతూ..చేనేత కార్మిక సంఘం తరపున నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి,చేనేత శాఖా మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు,భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేనేత కార్మిక సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు,చేనేత జిల్లా సమాఖ్య అధ్యక్షులు చింతకింది రమేష్, భారత భూషణ్, కటకం శ్యాంసుందర్,పొట్టబత్తిని వేణు, బోడ దయానంద్, జోగు శ్రీనివాస్, ఏలే శ్రీనివాస్, కూరపాటి బాబు తదితరులు పాల్గొన్నారు..



# అమ్మానాన్న అనాధ ఆశ్రమంలో అనాధలకు పండ్ల పంపిణీ





**- మణికంఠ బేకరీ,పానీపూరి యజమాని**
**- జెరోబి శాలివాన్-రేఖ దంపతులు**

చౌటుప్పల్,నవంబర్21(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ పుణ్య లింగేశ్వర స్వామి ఆలయం,అమ్మానాన్న అనాదుల పుణ్యక్షేత్రంలో చౌటుప్పల్ మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణలోని శ్రీ మణికంఠ బేకరీ,పానీపూరి యజమాని జేరోబి శాలివాన్-రేఖ దంపతులు,వారి కుమారులు శ్రీ కంఠ,మణికంఠ లతో కలిసి శ్రీ పుణ్య లింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం చివరి రోజున గురువారం జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.అనంతరం అమ్మానాన్న అనాధాశ్రమంలోని అనాధలకు పండ్లు పంచిపెట్టారు.

# రంగాపురంలో కుడుముల చెరువు అభివృద్ధికి నాంది - అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి చేతుల మీదుగా పనుల ప్రారంభం

బిక్కవోలు నవంబర్ 21 (నిజం చెపుతాం న్యూస్) బిక్కవోలు మండలం రంగాపురం గ్రామంలో కుడుముల చెరువు అభివృద్ధి పనులను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ,గ్రామాల అభివృద్ధికి చెరువులే ప్రాణహితమని, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా చెరువులను పునరుద్ధరించడం కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మైనర్ ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో కుడుముల చెరువు అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా ఆయకట్టు పెరిగి గ్రామపంచాయతీ ఆదాయం కూడా గణనీయంగాపెరుగుతుందన్నారు.చెరువులను కాపాడితేనే పర్యావరణం నిలుస్తుంది%ి% నీటి గుంటలు నిలిస్తేనే భవిష్యత్ తరాలకు నిరంతర నీటి సాధన లభిస్తుంది,అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా చెరువుల పునరుద్ధరణకు కేంద్రం కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించనున్నదని, త్వరలోనే కేంద్ర మంత్రివర్యుల సందర్శన కూడా ఉండబోతుందని తెలిపారు.2014%-%2019 మధ్యకాలంలో వెంకట్రాజు చెరువు అభివృద్ధి ఎలా గ్రామానికి ఆదాయం తెచ్చిందో ఉదాహరణగా గుర్తుచేసిన ఎమ్మెల్యే.అప్పుడు వేలల్లో ఉన్న ఆదాయం ఇవాళ పంచాయతీకి 23 లక్షల రూపాయలుగా పెరిగింది. ఇదే అభివృద్ధి నమూనా ఇప్పుడు కుడుముల చెరువులోను అమలు కానుంది అన్నారు.ఈ కార్యక్రమంలో రంగాపురం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం






కాకినాడ, నవంబర్ 21 (నిజం ప్రతినిధి): మత్స్యకారుల సుస్థిర జీవనోపాధిని పెంపొందించేందుకు, మత్స్య వనరులను భవిష్యత్తు తరాలకు అందించే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న తోడ్పాటును మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ రూరల్ లోని ఫిషింగ్ హార్బర్ జెట్టి నెంబర్ 1లో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, శాసనమండలి సభ్యులు కర్రీ పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ ముఖ్య అతిథులుగా హాజరై 50 వేల పండుగప్ప చేప పిల్లలను సముద్రంలోకి విడుదల చేశారు.అనంతరం కాకినాడ జగన్నాధపురం రాష్ట్ర మత్స్య సాంకేతిక సంస్థ (ఎస్ఐఎఫ్టీ)లో నిర్వహించిన ప్రపంచ మత్స్యకార దినోత్సవ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మొట్టమొదటిగా కాకినాడ జిల్లాలో తమిళనాడు రాజీవ్ గాంధీ సెంటర్ ఫర్ ఆక్వా కల్చర్ నుంచి తీసుకువచ్చిన 50 వేల పండుగప్పలు విడుదల చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.అనంతరం ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని మత్స్యకార రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన మత్స్యకారులు, హేచరీస్ ప్రతినిధులు, బోటు ఓనర్లు, సొసైటీ యజమానులు, ఆక్వా రైతులు, ఫీడ్ రిపోర్టర్, సొసైటీలు, మత్స్యశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు చేతుల మీదుగా ప్రత్యేక అవార్డులను అందించి, సత్కరించారు కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘాల ప్రెసిడెంట్ బాలసాడి రంగారావు, మత్స్యశాఖ సహాయ సంచాలకులు కె.కరుణాకర్, లావణ్య, మత్స్యశాఖ అభివృద్ధి అధికారులు అనురాధ, రాజేంద్ర రావు, డా. గోపి, నూకరాజు, ఉమామహేశ్వరరావు, శ్రీరామకృష్ణ, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# బిక్కవోలు మండలంలో జాబ్ కార్డు పరిశీలన, పంపిణీకి సిద్ధం 22న అన్ని గ్రామాల్లో గ్రామ సభలు



బిక్కవోలు, నవంబర్ 21 (నిజం చెపుతాం న్యూస్) వందరోజుల ఉపాధి హామీ పథకానికి సంబంధించి కొత్త జాబ్ కార్డుల జారీ ప్రక్రియ బిక్కవోలు మండలంలో వేగంగా కొనసాగుతోంది. అక్టోబర్ 4 నుండి ప్రారంభించిన కేవైసీ నమోదు పూర్తికాకపోయిన వారు, పనిలోకి రాని వారి జాబ్ కార్డులు తొలగించి, సంబంధిత జాబితాలను గ్రామపంచాయతీ నోటీస్ బోర్డులపై ప్రదర్శించారు. ఈ జాబితాలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే, 22వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు జరిగే గ్రామ సభల్లో తెలియజేయాలని అధికారులు సూచించారు. అభ్యంతరాల పరిష్కారం అనంతరం తిరిగి కార్డుల చేర్పు, పంపిణీ చర్యలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయడానికై అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తిచేసింది. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయం 10 గంటలకు నిర్వహించే గ్రామ సభల్లో ప్రజా ప్రతినిధుల సమక్షంలో జాబ్ కార్డుల పంపిణీ జరగనుంది. ఇప్పటికే జాబ్ కార్డులు కలిగిన లబ్ధిదారులు తమ వివరాల సవరణ, కేవైసీ తదితర పనుల కోసం హాజరుకావాలని అధికారులు సూచించారు. కొత్తగా జాబ్ కార్డు పొందదలచిన వారు కూడా గ్రామసభలలోనే నమోదు చేసుకోవచ్చు. ప్రజలందరూ తప్పనిసరిగా గ్రామ సభలకు హాజరు కావాలని ఎంపీడీఓ వి శ్రీనివాస్విజ్ఞప్తి చేశారు.

# వాటర్ గ్రిడ్ లకు స్థలం కేటాయింపుల విషయంలో జిల్లా పరిషత్ దృష్టి సారించాలి

**- జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశంలో అనపర్తి ఎంఎల్ఏ నల్లమిల్లి**

నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో)కాకినాడ: కాకినాడ జడ్పీ కార్యాలయం సమావేశం మందిరంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజాపరిషత్ స్థాయి సంఘాల సమావేశంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన పలు అంశాలపై మాట్లాడుతూ గతంలో 14వ ఆర్థిక సంఘం మరియు 15వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా ప్రభుత్వమే ఇతర అవసరాల కోసం మళ్ళించడంతో జిల్లా పరిషత్ లు గాని,మండల పరిషత్తులు గాని, గ్రామపంచాయతీలు గాని ఇబ్బందులు ఎదుర్కొన్న మాట వాస్తవమని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఆ విధంగా కాకుండా నేరుగా జిల్లా పరిషత్తులకు, మండల పరిషత్ లకు, పంచాయతీలకు జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం త్రాగునీటి సమస్య ఉన్న నేపథ్యంలో ఆయా నిధులను త్రాగునీటి అవసరాల కోసం వినియోగించడం వలన చాలా సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ఉభయగోదావరి జిల్లాలకు గోదావరి జలాలు అందుబాటులో ఉన్నప్పటికీ, చాగల్నాడు ప్రాంతం కానీ, సముద్ర తీర ప్రాంతాల లో గాని, త్రాగునీటి సమస్య ఉన్నందున తప్పనిసరిగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలిపారు.గత ప్రభుత్వంలో జలజీవన్ మిషన్ పథకంలో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, నేడు కూటమి ప్రభుత్వంలో దాన్ని సమర్థవంతంగా పూర్తి చేయాలనే ఉద్దేశంతో మొదటి విడతగా గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ వారి చొరవతో 1650 కోట్ల రూపాయలు రావడం, తొందర్లోనే ధవలేశ్వరంలో శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, త్వరలో కొన్ని మండలాల్లో ఈ కార్యక్రమం ఫస్ట్ పేజ్ మొదలవుతుందన్నారు. అక్కడ కూడా వాటర్ గ్రిడ్ కి సంబంధించి స్థలాలు ఇవ్వడంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని సమావేశలో వివరించారు. అనపర్తిలో వాటర్ గ్రేడ్ కి సంబంధించి ఒక ఎకరం కేటాయించమని జిల్లా పరిషత్ స్థలాన్ని అడుగుతున్నామని, అది ఎందువలన ముందుకి వెళ్లడం లేదో గౌరవ చైర్మన్ వారి దృష్టికి తీసుకు వస్తున్నానన్నారు. రెండు రోజుల క్రితం సీఈఓ కి ఫోన్ చేసినప్పుడు ఆ స్థలం వాటర్ బాడీస్ కింద ఐడెంటిఫై ఉందని చెప్పడం జరిగిందని, నేను రెవెన్యూ అధికారుల ద్వారా రికార్డు తీస్తే కాదని వారు చెప్తున్నారని తెలిపారు. ఏదేమైనా సత్వరమే నిర్ణయం తీసుకుని వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోనే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఎన్నో సంవత్సరాలుగా జిల్లా పరిషత్ స్థలాలు ఆక్రమణకు గురైన మనం చర్యలను తీసుకోలేకపోతున్నామని, ఉదాహరణకు ఆర్ఎస్పేటలో జిల్లా పరిషత్ స్థలంలో ఒక ప్రజాప్రతినిధి ఇల్లు కట్టుకుని ఉంటున్నా ఏమి చర్యలు లేవని, సర్వే చేసి ఆక్రమణ నిర్ధారించినా, జిల్లా పరిషత్ నుండి చర్యలు లేవని, కానీ ఇక్కడ ప్రభుత్వ అవసరాలకు స్థలం కేటాయించమని జిల్లా కలెక్టర్ వారు అడ్రస్ చేసినా, నేను అడ్రస్ చేసినా జిల్లా పరిషత్ మీన మేషాలు లెక్క కట్టే పరిస్థితి నెలకొందన్నారు.రోడ్ల వ్యవస్థకు త్రాగునీటి వ్యవస్థకు జిల్లా పరిషత్ నిధులు కూడా వినియోగించగలిగితే అభివృద్ధిలో ముందుకు వెళ్తామని తెలియజేస్తున్నానన్నారు.గౌరవ సభ్యులు గతంలో వారి ప్రాదేశిక నియోజకవర్గాని కి నిధులు తీసుకు వెళ్ళలేని పరిస్థితి చూసాం ప్రస్తుతం నేరుగా జిల్లా పరిషత్ కు నిధులు వస్తున్న తరుణంలో మండలాలకు కొంత కేటాయించడం ద్వారా వారికి కూడా గౌరవం దక్కే అవకాశం లభిస్తుందని,రాజకీయంగా పార్టీలు ఎలా ఉన్నా అభివృద్ధి విషయంలో జిల్లా పరిషత్ సభ్యులు, శాసనసభ్యులు కలిసి చర్చించుకుని ముందుకు వెళ్లడం ప్రయోజనకరంగా ఉంటుందని తెలియజేస్తున్నానన్నారు.




# బిక్కవోలు మండలంలో 'క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్' లక్ష్యంతో క్లాప్ - షెడ్ మిత్రలకు ప్రత్యేక శిక్షణ

బిక్కవోలు నవంబర్ 21(నిజం చెపుతాం న్యూస్)
బిక్కవోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ఎస్ డి జి ఎస్)లో భాగంగా థీమ్%-%5 "క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్" పై ఒక రోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరిగింది. మండలంలోని 13 గ్రామపంచాయతీలకు చెందిన క్లాప్ మిత్రలు, షెడ్ మిత్రలు ఈ శిక్షణలో పాల్గొన్నారు.క్లాప్ మిత్ర, షెడ్ మిత్రలు రోజువారీ చెత్త సేకరణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తడి చెత్త%-%పొడి చెత్తను వేరుచేసి ఎస్ డబ్ల్యు పి సి షెడ్కు సక్రమంగా తరలించే విధానం గురించి ఈ కార్యక్రమంలో విశదంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా వారి ఆరోగ్య పరిరక్షణ కోసం అనుసరించవలసిన జాగ్రత్తలపై కూడా శిక్షణ అందించారు.ఈ శిక్షణను శ్రీ ఎస్. సురేష్, గ్రేడ్%-%వి కార్యదర్శి (పందలపాక) నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గౌ. శ్రీమతి తేతలి సుమ హాజరై క్లాప్ మిత్రల సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ,ఎంపీపీ,డిప్యూటీ ఎంపీడీఓ, పరిపాలనాధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు



# నవంబర్ 28, 29 తేదీల్లో రాజమండ్రిలో పి.డి.ఎస్.యు రాష్ట్ర మహాసభలు-బి. సిద్ధూ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో..నవంబర్ 21.. నిజం చెపుతాం న్యూస్...ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) రాష్ట్ర 24వ మహాసభలు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో నవంబర్ 28, 29 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో, ఈ మహాసభలను విజయవంతం చేయాలని పి.డి.ఎస్.యు జిల్లా నేతలు పిలుపునిచ్చారు.శుక్రవారం ద్రాక్షారామ శ్రీ శైల ఐటిఐ కళాశాల ఆవరణలో పి.డి.ఎస్.యు రాష్ట్ర మహాసభ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ మాట్లాడుతూ...పి.డి.ఎస్.యు గత 51 సంవత్సరాలుగా విద్యార్థుల హక్కుల కోసం, సమాన సమాజ స్థాపన కోసం నిరంతర పోరాటం చేస్తోంది. విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక స్పృహ పెంపొందించడం, సామాజిక వివక్షలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం చేసిందన్నారు.జాతీయంగా మరియు అంతర్జాతీయంగా జరుగుతున్న రాజకీయ%-%సామాజిక పరిణామాల్లో సామ్రాజ్యవాద విషసంస్కృతికి వ్యతిరేకంగా పి.డి.ఎస్.యు నిరంతరం రాజీలేని పోరాటాలు జరిపిందని బి. సిద్ధూ గుర్తుచేసారు.రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న తల్లికి వందనం సమస్య, ఫీజు రీయింబర్స్మెంట్ లోపాలు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ, హాస్టల్ మెస్ మరియు కాస్మోటిక్ చార్జీల పెంపు వంటి అంశాలపై పి.డి.ఎస్.యు తీవ్రంగా పోరాడుతోందని వివరించారు.ఈ నేపథ్యంలో పి.డి.ఎస్.యు రాష్ట్ర 24వ మహాసభలను రాజమండ్రిలోజరుపుతున్నామని, రాష్ట్ర నలుమూలల నుండి విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక రాష్ట్ర కార్యదర్శి వి. భీమ శంకరం, ఐ.ఎఫ్.టీ.యూ నాయకులు చింతా రాజారెడ్డి, పి.డి.ఎస్.యు నాయకులు లోవ మహేష్, ఆనంద్, వీరాంజనేయులు,ఈశ్వర్, మురళీ, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే కాలుష్య కారక పరిశ్రమలను నిలిపివేయాలి






**- పర్యావరణ పరిరక్షణకై అమరుల పోరాటస్ఫూర్తితో పోరాడాలి**
**- ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు**

గోదావరి లోయ ప్రతిఘటన పోరాట ఉద్యమ నిర్మాత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వ వర్ధంతి సందర్భంగా భూమి భుక్తి విముక్తి పోరాటాలలో అసువులు బాసిన అమర వీరులను స్మరించుకుంటూ మండల కేంద్రం యు. కొత్తపల్లిలో అమరవీరుల సంస్మరణ సభ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య, ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి), పి డి ఎస్ యు ( వి) ప్రజా సంఘాల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి గుడి వెనకాల ఎస్సీ పేటలో నిర్వహించడం జరిగింది. ఈ సభకు ఏపీఆర్సిఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు అధ్యక్షత వహించగా ఏపీఆర్సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా సభలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించి అమరవీరులకు నివాళులు అర్పించారు. సభ అనంతరం ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ సమాజంలో మనుషులంతా సమానంగా బ్రతకాలని , దోపిడి, పీడన, వివక్షత లేని సమ సమాజం కావాలని అనేకమంది తమ అమూల్యమైన ప్రాణాలను తునప్రాయంగా అర్పించారని, వారి త్యాగం ఎనలేనిదని కొనియాడారు. నేడు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రత్వ, దోపిడీ పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. చేపల వేట మీదే ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులకు ఉపాధి లేకుండా పోతుందని వాపోయారు. సముద్ర కోతకు గురవుతున్న, ఉప్పాడను పరిరక్షించాలని, సముద్రం వారన పటిష్టమైన గోడను నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలు అమరవీరుల పోరాట స్ఫూర్తితో సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా కార్యదర్శి కుంచె అంజిబాబు, అధ్యక్షులు మడికి సత్యం, ఉపాధ్యక్షులు నారాయణమూర్తి, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) నాయకులు రెడ్డి దుర్గాదేవి, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు కే రామలింగేశ్వరరావు, ఎల్లే సత్తిబాబు, గెడ్డం మహాలక్ష్మి, చిట్టమ్మ, ఎల్లయ్య, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో కే. శ్రీనివాస్‌కు నూతన బాధ్యతలు



కాకినాడ నవంబర్ 21 (నిజం ప్రతినిధి): కాకినాడ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్గా విధులు నిర్వహిస్తున్న కే. శ్రీనివాస్ను జీఎస్డబ్ల్యూఎస్ (గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థ) అదనపు కమిషనర్గా నియమిస్తూ రాష్ట్ర మున్సిపల్ శాఖ కమిషనర్ మరియు డైరెక్టర్ పి. సంపత్ కుమార్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. పరిపాలనలో విశేష అనుభవం ఉన్న శ్రీనివాస్ను ఈ కీలక పదవికి నియమించడం ద్వారా జీఎస్డబ్ల్యూఎస్ విభాగం పనితీరులో మరింత పారదర్శకత, సమర్థత పెరుగుతుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. అదనపు కమిషనర్గా బాధ్యతలు స్వీకరించనున్న కె.శ్రీనివాస్ త్వరలోనే విభాగ కార్యకలాపాలను సమగ్రంగా సమీక్షించాలని నిర్ణయించారు. సేవల అందుబాటు పెంపు, ప్రజా పరిష్కార వ్యవస్థ, పరిపాలన సామర్థ్యాన్ని బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. విభాగ కార్యకలాపాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా, సేవల నాణ్యత పెరగేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు.కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, అధికారులు జి ఎస్ డబ్ల్యు ఎస్ అదనపు కమిషనర్ గా నియమితులైన కె.శ్రీనివాస్కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే కొండబాబు**



కాకినాడ నవంబర్ 21 (నిజం ప్రతినిధి):ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి కృషి చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి అర్జీలను (పీజేఆర్ఎస్) స్వీకరించారు. స్వయంగా అర్జిదారుల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని, ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ప్రజాదర్బార్ కు విశేష స్పందన





కాకినాడ నవంబర్ 21 (నిజం ప్రతినిధి): కాకినాడ జిల్లా ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తోన్న రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు నిర్వహిస్తున్న ప్రజాదర్బార్కు మంచి స్పందన లభిస్తోంది. శుక్రవారం ఆయన కార్యాలయంలో 31వ వారం ప్రజాదర్బార్ నిర్వహించారు.జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రజాదర్బార్కు హాజరై తమ అర్జీలను సమర్పించారు. ఫీజు రీయింబర్స్మెంట్, సిఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తులు, ఇంటి స్థలం, రేషన్ కార్డు, దివ్యాంగులు, వితంతువు మరియు వృద్ధాప్య పింఛన్ల వంటి వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలు అందజేశారు. అలాగే కాకినాడ రూరల్ మండలం కొవ్వాడ గ్రామానికి చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఇరిగేషన్ కాలువ గట్టుపై గోడను నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలంటే వినతి పత్రాన్ని అందజేశారు. ఈ వారం మొత్తంగా 20 అర్జీలు రాగా, వాటిలో 8 అర్జీలను సంబంధిత అధికారులతో వెంటనే సంప్రదించి పరిష్కరించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఇన్‌చార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి మాట్లాడుతూ, ప్రజల్లో నమ్మకం పెంచే విధంగా ప్రజాదర్బార్ను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, గత 30 వారాల్లో అనేక సమస్యలకు పరిష్కారాలు చూపించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ నూటన్, జున్నూరు బాబ్జి, చింతపల్లి అర్జున్, నులుకుర్తి వెంకటేశ్వరరావు, పెంకే శ్రీనివాసు బాబా, డి.ఆర్.యు.సి.సి సభ్యులు ముత్యాల అనిల్, కొండబాబు, ఐటిడిపి నాయకులు పాలిక సతీష్ , దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో పట్టుకొని అడవిలో చంపేశారు

మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌పై సీపీఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సంచలన ప్రకటన విడుదల చేసింది. ఇది బూటకపు ఎన్‌కౌంటర్ అని, నిరాయుధులైన తమ నేతలను పోలీసులు పట్టుకొని హత్య చేశారని ఆరోపించింది. అభయ్ పేరుతో విడుదలైన ఈ ప్రెస్ నోట్ ప్రకారం, కేంద్ర కమిటీ సభ్యుడు మడ్వి హిడ్మా, ఆయన సహచరి రాజే మరికొందరితో కలిసి వైద్య చికిత్స కోసం విజయవాడ వెళ్లారు.అక్కడ చికిత్స పొందుతున్న సమయంలో, కొందరి ద్రోహం వల్ల సమాచారం పోలీసులకు చేరింది. నవంబర్ 15న కేంద్ర హోం శాఖ ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ ఎస్ఐబీ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. లొంగిపోవాలని ఒత్తిడి చేసి, వారు నిరాకరించడంతో క్రూరంగా హత్య చేసి, మారేడుమిల్లి అడవుల్లో ఎన్‌కౌంటర్గా చిత్రీకరించారని లేఖలో ఆరోపించారు. రంపచోడవరంలో ఏవోబీ రాష్ట్ర కార్యదర్శి శంకర్‌ను కూడా ఇలాగే హత్య చేశారని పేర్కొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం..

## - స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి








**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 21 (నిజం చెపుతాం)**

వనపర్తి జిల్లాలో చీరల పంపిణీ కార్యక్రమం శుక్రవారం పెద్దమందడి మండలంలో ప్రారంభించగా శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 15 మండలాలు ఉండగా మొదటగా తన స్వంత మండలం పెద్దమందడి లో ప్రారంభ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని గ్రామీణ మహిళా సంఘాల సభ్యులకు 89 వేల పైచిలుకు చీరలు వచ్చాయని, మున్సిపాలిటీలకు మరో 40 వేల చీరలు వస్తాయని తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి మహిళా సంఘం సభ్యులకు ఉచితంగా ఒక చీర ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళకు ఇస్తున్న చీరలు చాలా నాణ్యమైనవని, రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కొలువుదీరిన డిసెంబర్ 9న మొదటి సంతకం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ఫైల్ మీద చేయడం జరిగిందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులను చేయడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి లు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాల పనులు ఇవ్వడం జరిగింది. పెట్రోల్ పంపులు, వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సులకు యజమానులు, మహిళా శక్తి క్యాంటీన్ లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పేదలకు తెల్ల రేషన్ కార్డులు , సన్న బియ్యం, వంటి అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల నుండి మహిళలు ఏదైనా పని మీద వనపర్తి పట్టణానికి వస్తే సేద తీరడానికి, మహిళల సమస్యల పై చర్చించుకోడానికి రూ. 5 కోట్ల వ్యయంతో జిల్లా మహిళా సమాఖ్య భవనం నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. త్వరలోనే ప్రారంభోత్సవం చేసుకోవడం జరుగుతుంది. నియోజకవర్గంలోని ప్రతి మండలానికి, గ్రామానికి రోడ్లు, సీసీ రోడ్లు వేయించడమే కాకుండా అన్ని విధాలైన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రతి ఒక మహిళకు ఉచిత చీర ఇవ్వడం చాలా సంతోషం కలిగిస్తుందన్నారు. జిల్లాలో మహిళా సంఘం సభ్యులు ప్రతి ఒక్కరికి చీర ఇవ్వడం జరుగుతుందని, సంఘంలో లేని మహిళలను సైతం సంఘంలో చేర్చుకొని చీర ఇవ్వడం జరుగుతుందన్నారు. బ్యాంకు రుణాలు మహిళా సంఘం సభ్యులు చాలా చక్కగా బాధ్యతతో తిరిగి చెల్లిస్తారని, అందుకే ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అయి ఇళ్లు కట్టుకోడానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారికి మహిళా సంఘం ద్వారా బ్యాంకు రుణం ఇప్పించడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో 105 మంది మహిళలకు ఇందిరమ్మ ఇల్లు కట్టుకోడానికి రుణాలు ఇప్పించినట్లు తెలిపారు. ఇంకా ఎవరికైనా అవసరం ఉంటే సంఘం సభ్యులు ఇప్పించాలని సూచించారు . మహిళా సంఘాలకు పెబ్బేరులో పెట్రోల్ బంక్, మహిళా సమాఖ్య భవనం త్వరలో పూర్తి కానున్నట్లు తెలిపారు.

# మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 21 (నిజం చెపుతాం)**





మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారి జీవన స్థితిగతులను మెరుగుపరచడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మత్స్యకారుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా కొత్త చెరువు దగ్గర జరిగిన ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.“సముద్రం, చెరువులు, జలాశయాలే జీవనాధారంగా బతుకుతున్న మత్స్యకారులకు భద్రత, స్థిర ఆదాయం కల్పించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమన్నారు.చేప పిల్లల పంపిణీ, బీమా సౌకర్యాలు, శిక్షణ కార్యక్రమాలు, ఆధునిక మత్స్య పరిశ్రమ అభివృద్ధి వంటి అంశాల్లో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. , మత్స్యకారుల కష్టానికి తగిన గౌరవం కల్పించడమే మా సంకల్పం” అని ఆయన అన్నారు. మత్స్యకారుల కోసం ప్రకటించిన ప్రతి సంక్షేమ పథకం క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ గోనెల శ్రీనివాస్ ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేస్తూ పనిచేయాలని ఆయన సూచించారు.ప్రభుత్వ పథకాలు ఏవైనా మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రతి మత్స్యకార కుటుంబం ఆర్థికంగా బలపడే వరకు తన సహకారం ఉంటుందన్నారు. మత్స్యకారులను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ దీర్ఘకాలిక లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. పిల్లలకు మంచి విద్యను అందించాలని, వారు బాగా చదువుకొని జీవితంలో స్థిరపడాలన్నదే తన ఆశయం అన్నారు. అందుకే మన పిల్లలు ఉన్నత చదువుల కోసం ఎక్కడో దూరప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం కూడా లేదన్నారు. మన మహబూబ్ నగర్ పిల్లల కోసమే ఐఐఐటి, ఇంజనీరింగ్, లా కళాశాల, ఎటిసి సెంటర్, లాంటి ఎన్నో విద్యాసంస్థలు, తెచ్చామన్నారు.10 -15 సంవత్సరాల పాటు చదువు పైననే పిల్లలు దృష్టి పెట్టేటట్లు వారి తల్లిదండ్రులు శ్రద్ధ చూసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం కొత్త చెరువు లో చేప పిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ గోనెల శ్రీనివాసులు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్ , నాయకులు మైత్రి యాదయ్య, నర్సింహులు, ప్రవీణ్ కుమార్, రామకృష్ణ,దోమ పరమేష్, శ్రీనివాస్, తుప్పలి ఆంజనేయులు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**టీ.డబ్ల్యూ.జే.ఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం**

**- ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చిన అడిషనల్ కలెక్టర్ టి.శ్రీనివాసరెడ్డి**

**పాల్గొన్న బోనకల్ ప్రెస్ కమిటీ సభ్యులు**

ఖమ్మం/బోనకల్ నవంబర్ 21: నిజం చెపుతాం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీ.డబ్ల్యూ.జే.ఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఉదయం అడిషనల్ కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డిని టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధి బృందం కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో పాత పద్ధతిలో ఇండ్ల స్థలాలు వచ్చే అవకాశం లేనందున ప్రభుత్వం కొత్త నియమ నిబంధనలు రూపొందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. జిల్లా కేంద్రమైన ఖమ్మంలో గత ప్రభుత్వం స్థలం కేటాయించిందని గుర్తు చేస్తూ కొత్త నిబంధనలతో జిల్లా కేంద్రమైన ఖమ్మంతో పాటు అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హెల్త్ కార్డులు హైదరాబాద్ లోని నిమ్స్ మినహా ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులు గౌరవించడం లేదని తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇచ్చేందుకు కొత్త నిబంధనలు రూపొందిస్తున్నందున వాటిని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని, కాంట్రిబ్యూషన్ కూడా ప్రభుత్వమే భరించాలని విజ్ఞప్తి చేశారు. ఏడాదిన్నరగా పాత అక్రిడిటేషన్లకే స్టిక్కర్లు వేసి కొనసాగిస్తున్నారని దీంతో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల్ని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా అక్రిడిటేషన్ల కమిటీలు ఏర్పాటు చేసి వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్తగా అక్రిడిటేషన్లను అందించాలని కోరారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో పోలీసు, రెవెన్యూ, సమాచార, జీఏడి శాఖలతో కలిపి హైపవర్ కమిటీలను నియమించాలని కోరారు. కార్మిక శాఖలో ఉన్న త్రైపాక్షిక కమిటీలను ప్రకటించి సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా కలం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు, కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు సాతుపాటి రామయ్య, బోయినపల్లి అంజయ్య, నాయకులు కందికొండ శ్రీనివాస్, చేబ్రోలు నారాయణ, కె.శ్రీనివాస్, ఋషి, ఎస్కే షరీఫ్, మందా సతనందం పాల్గొన్నారు.



# సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ రామారావు



తిరుమలాయపాలెం నవంబర్ 21 నిజం చెప్పుతం న్యూస్,, తిరుమలాయపాలెం మండలం లోని సుబ్లేడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్ఓ డాక్టర్ రామారావు ఆకస్మిక తనిఖీ చేశారు. గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలు, రొటీన్ హెల్త్ చెకప్స్, ల్యాబ్ నిర్వహణ, గ్రామాల్లో ప్రజలకు అందుతున్న వైద్య సదుపాయాలపై వివరణాత్మక సమాచారాన్ని సేకరించారు.అలాగే పిహెచ్సీ ఫార్మసీని ప్రత్యేకంగా పరిశీలించి, ఏ మందులు అందుబాటులో ఉన్నాయో, ఏవి కొరతలో ఉన్నాయో, రికార్డులు సక్రమంగా నిర్వహిస్తున్నారో స్వయంగా చెక్ చేశారు.మెడికల్ అధికారి డాక్టర్ బోడ వసుంధర నుంచి సేవల అమలు, స్టాక్ వివరాలు, వైద్య సిబ్బంది హాజరు వంటి అంశాలపై నివేదిక తీసుకున్నారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ పిహెచ్సీ లో డెలివరీలు చేస్తూ,అలాగే ప్రతి ఒక్కహై రిస్క్ కేసును తప్పనిసరిగా తిరుమలాయపాలెం సిహెచ్సికి రిఫర్ చేయాలని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు తిరుమలాయపాలెం సిహెచ్సిలో గైనకాలజిస్ట్తో పాటు అన్ని అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయంటూ వెల్లడించారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారిణి బోడ వసుంధర వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# హిడ్మాతో పాటు సహచరుల హత్యకు నిరసనగా 23న దేశవ్యాప్త నిరసన దినం గా పాటించాలి: అభయ్

చర్ల నవంబర్ 21 (నిజం చెపుతాం)కేంద్ర కమిటీ సభ్యుడు, దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ మధ్వి హిడ్మా, కామ్రేడ్ రాజే, ఇతర సహచరుల హత్యలకు నిరసనగా ఈనెల 23న దేశవ్యాప్త నిరసన దినంగా పాటించాలని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి “అభయ్” శుక్రవారం విడుదల చేసిన లేఖలో పిలుపునిచ్చారు. దేశంలో ఆర్ఎస్ఎస్ భాజపా మనువాది ప్రభుత్వం ఫాసిస్టు విధానాలను అమలు చేస్తోందని ఆక్షేపించారు. నిరంతర హత్యల ద్వారా ప్రజల్లో భయాన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు. కార్పోరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం ఫాసిస్టు మోడీ ప్రభుత్వం ఈ హత్యలను నిర్వహిస్తోందని ఆరోపించారు. కామ్రేడ్ హిడ్మా వైద్య చికిత్సల కోసం విజయవాడ నగరానికి వెళ్లారని.. చికిత్స సమయంలో కొంతమంది వ్యక్తులు తమ గుర్తింపును మోసం చేశారన్నారు.. పోలీసులకు సమాచారం అందించి కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో పోలీసులు నవంబర్ 15న ఈ వ్యక్తులను నిర్బంధించి వారిని దారుణంగా హత్య చేశారని ఆరోపించారు.. ఆయుదాలు స్వాధీనం చేసుకున్నామని ఎన్కౌంటర్లో , ఆరుగురు మరణించారని చెబుతున్న వాదనలన్నీ పచ్చి అబద్ధమని అన్నారు. తన విలువైన జీవితాన్ని త్యాగం చేసి విప్లవస్ఫూర్తిని ఉధృతం చేసి సైదాంతిక బలాన్ని ప్రదర్శించి అమరుడైన కామ్రేడ్ హిడ్మాకు తమ పార్టీ తలవంచి వినయంగా నివాళు లర్పిస్తోందన్నారు. చివరి శ్వాస వరకు ఉద్యమంలో ఉంటూ తమ విలువైన ప్రాణాలను త్యాగం చేసిన కామ్రేడ్ శంకర్ ,కామ్రేడ్ రాజే, ఇతర కామ్రేడ్లకు విప్లవ జోహార్లు అర్పిస్తున్నామన్నారు. హిడ్మా దుర్మార్గుడని చిత్రీకరించిన మీడియా మరియు ప్రభుత్వ మేధావులు చాలాకాలంగా ఆయన హత్య తర్వాత కూడా తప్పుడు విషపూరిత ప్రచారాన్ని కొనసాగిస్తున్నారని ఆక్షేపించారు. ప్రజల్లో హిడ్మా స్థానం చెక్కుచెదరకుండా ఉందన్నారు. భగత్ సింగ్, కొమరం భీమ్ ,గుండాదూర్, గౌన్సింగ్ ,అల్లూరి సీతారామరాజు లాగా కామ్రేడ్ హిడ్మా భారత దేశ విప్లవాత్మక ఉద్యమంలో ప్రముఖంగా నిలిచిపోయారని వివరించారు. గిరిజన సమాజ నాయకుడిగానే కాకుండా అణ గారిన వర్గాల నాయకుడిగా చరిత్రలో హిడ్మా నిలిచిపోతారన్నారు. ఆర్ఎస్ఎస్ భాజపా మనువాది శక్తులు అభివృద్ధి పేరుతో దేశ సంపదను సహజ వనరులను కార్పోరేట్లకు అప్పగిస్తున్నాయని దీనికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు పుట్టుకొస్తున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్ ,భాజపా మనువాద సిద్ధాంతాలకు వ్యతిరేక పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# కలెక్టర్ జితేశ్ వి పాటేల్ ను సత్కరించిన జిల్లా న్యాయవాదులు



**- కలెక్టర్ జితేష్ వి.పాటిల్ కు జాతీయ అవార్డు.!**

**- రాష్ట్రపతి చేతుల మీదగా జన్ భాగీదారి' అవార్డు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ కొత్తగూడెం నవంబర్ 21 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జతేష్ వి పాటిల్ జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికై జిల్లాకు అరుదైన గౌరవాన్ని తీసుకొచ్చారు. జిల్లాలో ‘ జల్ సంజయ్ ‘ జన్ భాగి దారి ‘కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసినందుకు గాను ఆయన ఈ ప్రతిష్టాత్మక అవార్డును సొంతం చేసుకున్నారు. ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదగా ఈ అవార్డు ఢిల్లీలో అందుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ చేతుల మీదుగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు విభాగం. సౌత్ జోన్ నగదు బహుమతి. రూ .25 లక్షలు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి ఈ అవార్డుకు ఆరు జిల్లాలను ఎంపిక చేయగా, వాటిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చోటు దక్కించుకోవడం విశేషం. జల సంరక్షణలో ప్రజల భాగ్యస్వామ్యాన్ని పెంచే దిశగా కలెక్టర్ చేసిన కృషికి గుర్తింపుగా ఈ జాతీయ పురస్కారంం దక్కింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లెందు, సత్తుపల్లి మరియు మణుగూరు న్యాయవాదులు అందరూ కలిసి కలెక్టర్ కి గౌరవార్థంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జనపరెడ్డి గోపికృష్ణ, సీనియర్ న్యాయవాదులు గణేష్ బాబు, రేపక వెంకటరత్నం, రమేష్ కుమార్ మక్కడ్, పలివేల సాంబశివరావు, జియా ఉల్ హుసేన్, ఎర్రపాటి కృష్ణ, నంబూరి రామకృష్ణ, షామీర్ శరత్ ,రవి తేజ మహిళా న్యాయవాదులు జి.శాంత, అన్నపూర్ణ, ఆర్తి మక్కడ్ తదితరులు న్యాయవాదులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా...

**- పట్టించుకొని రెవెన్యూ,మైనింగ్ అధికారులు.**
**- ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అధిక ధరలకు విక్రయం**
**ఒక్క టోకెన్ తో ఒక్క రోజుకి నాలుగు ట్రిప్పులు బయటకు తరలింపు**




తిరుమలాయపాలెం, నవంబర్ 21 నిజం చెపుతాం న్యూస్,,అనుమతి పేరుతో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో కాకరవాయి, ముజాహిద్ పురం, సోలిపురం,పడమటి తండా, రాకాసి తండా, ప్రాంతాలనుండి యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణాతో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. ఆకేరు,పాలేరు సహా అనుమతి లేని వాగుల నుంచి దర్జాగా ఇసుక తోడేస్తున్నా అడిగేవారు లేకపోవడంతో అడ్డూఅదుపు లేకుండా జోరుగా దందా నడుస్తోంది. నిబంధనలకు పాతరేసి వాగులను లూటీ చేస్తున్నా రెవెన్యూ, మైనింగ్ అధికారులు నామమాత్రపు కేసులు పెట్టి చేతులు దులుపుకుంటున్నారు ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ అవసరాల కోసమంటూ సాకులు చెబుతూ తప్పించుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల పేరుపై కూపన్లు తీసుకొస్తూ,నిర్మాణాలు ఒకచోట జరుగుతుంటే ఇసుక విక్రయాలు మరొక చోట జరుగుతున్నాయి. కాకరవాయి గ్రామంలో గత వారం రోజుల నుండి సుమారు 25 ట్రాక్టర్లతో పట్టపగలే వందల సంఖ్యలో కమర్షియల్ నిర్మాణాలకు ఇసుక తరలిపోతున్నది. అయితే ట్రిప్పు లెక్కన రేట్ ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నట్లు ట్రాక్టర్ల యజమానులే బహిరంగంగా చెబుతుండడం దోపిడీ తీరుకు అద్దంపడుతుండగా, అధికారుల వైఖరితో సర్కారు ఆదాయానికి గండి పడుతోంది. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక దోపిడిని అరికట్టాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# యువత సమాజ సేవలో భాగస్వామ్యులు కావాలి


**- శ్రీశ్రీ దేవాంత రామానుజియర్ స్వామి,**



సోమాజిగూడ, నవంబర్ 21(నిజం చెప్తాం): ప్రముఖ సామాజికవేత్త మణిదీప్ జన్మదిన వేడుకాలు సోమాజిగూడ కత్రియా హెూటల్లో ఘనంగా జరిగాయి. యువతరం అనేక సమస్యలతో పోరాడుతున్న నేటి భారతావనిలో ఒక దృఢ సంకల్పం యువత మార్పు కోసం మణిదీప్ అతిపిన్న వయసులోనే ట్రస్టును ఏర్పాటు చేసి సామాజిక సేవకు పూనుకున్నారు. కరోనా మహమ్మారి సమయంలో బయటికి రావడానికి భయపడ్డా ప్రజానీకానికి నేనున్నానంటూ, అండగా నిలబడి చలిలో పడుకునే యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అటువంటి వ్యక్తిత్వం ఉన్న మనిషి మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేలా ప్రముఖ వేద పండితులు చినజీయర్ స్వామి నుండి మొదలుకొని వారి శిష్యులందరూ ఆయన జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆశీస్సులు ఇవ్వడంతో పాటు యువత చెడు మార్గాన్ని వదిలి మణిదీప్ లాంటి యువ సామాజికవేత్తను స్ఫూర్తిగా తీసుకొని విద్యా ఉద్యోగంలో రాణించడంతోపాటు సమాజ సేవలో కూడా వారి వంతు పాత్ర పోషించేలా ప్రతి యువకుడు యువతీ కృషి చేయాలని ఈ సందేశం ప్రతి కుటుంబం అందిపుచ్చుకోవాలని సేవా మార్గం తో కలిగే సంతృప్తి సంపాదనలో ఉండదనే విషయాన్ని గుర్తిరగాలని సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు,రెడ్ క్రాస్ సొసైటీ భీమిరెడ్డి,నగరంలోని వివిధ స్వచ్ఛంద సేవకులు, ఇదే హెూటల్లో ఓ కార్యక్రమానికి విచ్చేసిన విదేశీ యువతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దాడి చేసి గాయపరిచిన వ్యక్తులపై పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు.

**- కేసు పెట్టి మూడు రోజులు అవుతుంది,**
**- గతంలో కత్తితో ముగ్గురిని గాయపరిచా,**
**- ఇట్లా పోతా అట్లా వస్తా**




తిరుమలాయపాలెం, నవంబర్ 21 నిజం చెపుతాం న్యూస్,,పాత కక్షలను దృష్టిలో ఉంచుకొని ఓ వ్యక్తిపై దాడి చేసి గాయపరిచిన సంఘటన మండల పరిధిలో ముజాయితీపురం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలాయపాలెం మండల పరిధిలోని ముజాయితీపురం గ్రామానికి చెందిన పుల్లూరి వంశీ (26) పుల్లూరి వీరయ్య(42) అను ఇద్దరు తండ్రి కొడుకులు కలసి పాత కక్షలను దృష్టిలో ఉంచుకొని చికెన్ షాప్ నుండి కిరాణ షాప్ కు వెళ్తున్న నన్ను పాత గొడవలను మనసులో ఉంచుకొని నాపై దాడి చేశారని శుక్రవారం పుల్లూరి మధు తెలిపారు. దాడిచేసిన ఇద్దరి వ్యక్తులపై బుదవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశానని, కనుక తక్షణమే ఫిర్యాదు పై విచారణ జరిపి నాకు న్యాయం చేయాలని మధు కోరారు.

# ఆహ్వాన పత్రిక అందజేత

మాడ్గుల,నవంబర్ 21(నిజం చెపుతాం ):మాడ్గుల మండలంలోని కొలుకులపల్లి రామలింగేశ్వరస్వామి దేవాలయంలో ఈనెల 24న సోమవారం కాసుల వెంకటేష్ స్వామి నిర్వహించే అయ్యప్ప స్వాముల మహా పడిపూజ బ్రహ్మశ్రీ రమణ గురుస్వామిచే నిర్వహించబడే కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు,బీసీ జాతీయ మాజీ కమిషన్ సభ్యుడు,గురు స్వామి తల్లోజు ఆచారికి ప్రత్యేక ఆహ్వానం పలుకుతూ రంగా రెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్, అయ్యప్ప స్వాముల బృందం ఆధ్వర్యంలో మహా పడిపూజకు హాజరవ్వాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. మహా పాడి పూజ కార్యక్రమానికి సమీప గ్రామాలలోని అయ్యప్ప భక్తులందరు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించి, స్వామివారి కృపకు పాత్రులై అన్నదాన ప్రభువైనటువంటి స్వామివారిని ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా కాసుల వెంకటేష్ స్వామి మాట్లాడుతూ కొలుకులపల్లి అయ్యప్పస్వామి దేవాలయానికి ఎనిమిది లక్షలు విరాళంగా ప్రకటించి కొంత మొత్తంలో చెల్లించినట్లు గర్భ గుడి నిర్మాణం వరకు పూర్తి మొత్తం చెల్లించనున్నట్లు తెలిపారు.

## రేపు మియాపూర్ లక్ష్మి నగర్ కాలనీలో మెగా ఉచిత వైద్య శిబిరం..

శేరిలింగంపల్లి, నవంబర్ 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – మియాపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీలో ప్రసాద్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నవంబర్ 23 తారీఖు ఆదివారం రోజున ఉదయం 9 గంటల నుంచి మెడి కోవర్ హాస్పటల్ వారి సౌజన్యంతో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో గుండె,జనరల్, క్యాన్సర్ , గైనకాలజిస్ట్ , పిడియాట్రిక్, కంటి పరీక్షలు, దంత వైద్య శిబిరం, ఈసీజీ , 2డి ఎకో , బీపీ , రక్త పరీక్షలు, షుగర్, కాన్సర్ సంబంధించిన ఉచిత పరీక్షలు నిర్వహిస్తారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, చీఫ్ కోఆర్డినేటర్ లీలా ప్రసాద్ లు విలేఖరుల సమావేశంలో తెలిపారు.

# జిల్లా విపత్తు ప్రణాళిక రూపకల్పనకు ఇండియా హౌస్ బృందం విస్తృత పర్యటన





**- విపత్తు హ్యాండ్‌బుక్‌కు శాస్త్రీయ ఆధారాలు**
**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కొత్తగూడెం నవంబర్ 21 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా మార్గదర్శకంలో విపత్తు ప్రణాళిక హ్యాండ్‌బుక్ రూపొందిస్తున్న ఇండియా హౌస్ బృందం శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విస్తృత పర్యటన నిర్వహించింది. జిల్లా విపత్తు కార్యాచరణ ప్రణాళికను శాస్త్రీయంగా, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా తయారు చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించిన దిశగా, ఇండియా హౌస్‌కు చెందిన జాహ్నవి, సోనల్ ఘోడ్గే, డిప్యూటీ కలెక్టర్ మురళి లతో కూడిన బృందం పలు కీలక ప్రాంతాల్లో మట్టిశాస్త్రం, సహజ వనరులు, అడవీ వ్యవస్థ, పరిశ్రమల ప్రభావం, వాతావరణ మార్పుల ప్రభావంపై ప్రత్యక్ష సమాచారం సేకరించింది. సింగరేణి నర్సరీల పరిశీలనపర్యటనలో భాగంగా ముందుగా సింగరేణి నిర్వహిస్తున్న నర్సరీలను బృందం సందర్శించింది. గనుల తవ్వకాల వల్ల నష్టపోయిన అడవులను పునరుద్ధరించేందుకు చేపడుతున్న పునర్వనీకరణ చర్యలు, శాస్త్రీయ పద్ధతుల్లో పెంచుతున్న మొక్కల జాతులు, పునరావాస గనుల ప్రాంతాల్లో చేపడుతున్న జీవవైవిధ్య పరిరక్షణ కార్యక్రమాలను అధికారులు వివరించారు. పర్యావరణ సంరక్షణలో సింగరేణి అమలు చేస్తున్న ప్రమాణాలను కూడా బృందం పరిశీలించింది. కిన్నెరసాని అభయారణ్యం %–% డ్యామ్ పరిశీలనతరువాత బృందం కిన్నెరసాని అభయారణ్యం, కిన్నెరసాని డ్యామ్‌ను సందర్శించింది. అభయారణ్యంలో అరుదైన వృక్షజాతులు, జంతు సంరక్షణ పథకాలు, అడవుల నరికివేత వాతావరణంపై చూపుతున్న ప్రభావం వంటి అంశాలను అటవీ శాఖ అధికారులు వివరించారు. అలాగే డ్యామ్ వద్ద నీటినిల్వలు, వర్షాకాల వరద నియంత్రణ, జలవనరుల నిర్వహణ, భద్రతా ప్రమాణాలను బృందం సమీక్షించింది. విపత్తు ప్రణాళికకు కీలక ఆధారాలు రోజంతా జరిగిన విశ్లేషణాత్మక క్షేత్ర పర్యటన ద్వారా అడవులు, సహజ వనరులు, పరిశ్రమల పర్యావరణ ప్రభావం, గ్రామీణ జీవన విధానాలు వంటి పలు అంశాలపై బృందం సమగ్ర సమాచారం సేకరించింది. ఈ సమాచారం మొత్తం, జిల్లా కలెక్టర్ మార్గదర్శకంలో రూపొందుతున్న జిల్లా విపత్తు కార్యాచరణ ప్రణాళిక హ్యాండ్‌బుక్‌కు ముఖ్య ఆధారాలుగా ఉపయోగించబడనున్నదని అధికారులు తెలిపారు. ఈ పర్యటనలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నేత ఇలియాస్ షరీఫ్ జన్మదిన వేడుకలు..



శేరిలింగంపల్లి, నవంబర్ 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – మియాపూర్ 108 కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇలియాస్ షరీఫ్ పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కే ప్రసాద్ వారిని కలసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. అలాగే మియాపూర్ 108 సభ్యుడు ప్రగతి ఎంక్లేవ్ వాస్తవ్యులు అబ్బూరి పెద్దబాబు పుట్టినరోజు సందర్భంగా ఇలియాస్ షరీఫ్ , డి ఎస్ ఆర్ కే ప్రసాద్ లు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించడంజరిగినది. మియాపూర్ 108 డివిజన్ నుండి డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , ప్రసాద్ ఫౌండేషన్ సభ్యులు ఎం.ఆర్.కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, సుదులగుంట్ల ప్రసాద్ చౌదరి, శ్రీకాంత్, పెద్దబాబు, మధు సుధన్ రెడ్డి, తులసి, బాలు, పవన్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, మధు లు ఇలియాస్ షరీఫ్ కు పుట్టినరోజు సందర్భంగా ఆయనను కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ఎస్సీ సబ్ ప్లాన్ నుండి బోనకల్ మండలానికి 8.14 కోట్ల రూపాయల నిధులను మంజూరు

**- కృతజ్ఞతలు తెలిపిన పైడిపల్లి కిషోర్,యూత్ అధ్యక్షులు జనప్రియకుమార్**

బోనకల్ నవంబర్ 21 నిజం చెపుతాం బోనకల్ మండలానికి ఎస్సీ సబ్ ప్లాన్ క్రింద ,8.14 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడంజరిగింది, తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క కి మండల్ కాంగ్రెస్ నాయకులు గాలి దుర్గారావు లిమాజీ పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్ ,ఆత్మ కమిటీ చైర్మెన్ కర్నాటి రామ్ కోటేశ్వరరావు ,సుధీర్ బాబు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మ తోట జనప్రియ కుమార్. కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ బాజపా ల రాజకీయ కుట్రలో భాగమే కే టీ ఆర్ పై పార్ములా ఈ కార్ రేస్ కేసు



మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి హుజూర్నగర్ మండలం నవంబర్ 21 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం కర్కాల గూడెం గ్రామంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ విశ్వ వ్యాప్తంగా దిగ్విజం ఐటి కంపెనీలను తెలంగాణకు తీసుకువచ్చి ఇక్కడ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే కాక హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని ప్రపంచ స్థాయిలో నిలిపిన మాజీమంత్రి బి ఆర్ ఎస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పై పెట్టిన ఫార్ములా ఈ కార్ రేస్ కేసు రాజకీయ కక్ష సాధింపు కుట్రలో భాగమేనని వారు ఆరోపించారు సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం తో చేసుకున్న చీకట ఒప్పందంలో భాగంలోనే గవర్నర్ ను అడ్డం పెట్టుకొని ఏమాత్రం పసలేని ఈ కార్ రేసు ను అడ్డం పెట్టుకొని కేటీఆర్ పై రాజకీయ సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు రాష్ట్రంలో ఎన్నికలు వచ్చినప్పుడు ప్రతిసారి సీఎం రేవంత్ రెడ్డికి కాళేశ్వరం ప్రాజెక్టు డ్రగ్స్ ఫార్ములా ఈ కార్ రేస్ కేసు వంటి అక్రమ కేసులు ముందుకు తెచ్చి కెసిఆర్ కుటుంబం పై రాజకీయ ప్రతీకారానికి పాల్పడుతున్నారని ఈ కార్ రేస్ కేసులో అక్రమాలు జరిగాయని రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం బోడి గుండుకు మోకాళ్ళకు ముడి వేసిన చందాగా వ్యవహరిస్తుందని నిప్పులు చెలరేగారు కాంగ్రెస్ ప్రభుత్వం వైఫలాలను ఎండగడుతూ ప్రజల ప్రక్షాళన పోరాడుతున్న కేటీఆర్ పై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు ఈ ప్రభుత్వం పాల్పడుతుందన్నారు తెలంగాణలో కాంగ్రెస్ భాజపాలు అవిభక్త కవలల సంబూంధం గా వ్యవహరిస్తున్నారని ఎద్దువ చేశారు స్థానిక సంస్థల ఎన్నికల వేల కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టి రాజకీయంగా బలహీన పరిసి బి ఆర్ ఎస్ శ్రేణుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలని సీఎం రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలకు తెర లేపారు కేటీఆర్ పై ప్రాసిక్యూషన్కు అనుమతి ఇవ్వడంతో కాంగ్రెస్ భాజపాలు చీకటి ఒప్పందం పై ప్రజల ముందు తేట తెల్ల అయిందన్నారు తమ ప్రభుత్వం వైఫలాలను కప్పుపుచ్చుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా పెట్టిన ఈ కేసు న్యాయస్థానం నిలబడదని కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కేత జయమ్మ ధనుమూర్తి గల్లా సైదులు అద్దంకి సైదేశ్వర రావు మాజీ వైస్ ఎంపీపీ మల్లెపల్లి వీరబాబు గీత సుధాకర్ నిమ్మల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఎస్ రాజమౌళి పై బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మల్తూంకర్ శివాజీ ఫిర్యాదు



కేశంపేట నవంబర్ 21(నిజం చెపుతాం) కేశంపేట :వారణాసి టైటిల్ లాంచింగ్ ఈవెంట్‌లో హనుమంతుడిపై అవమానకర వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై సినీ దర్శకుడు ఎస్ ఎస్ రాజమౌళి పై శివాజీ కేశంపేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు, రాజమౌళి చేసిన వ్యాఖ్యలు హిందూ మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని పేర్కొన్నారు. శివాజీ మాట్లాడుతూ“హిందూ దేవతలను అవమానించే ధోరణి సినీ రంగంలో పెరుగుతోంది. ఇది అసహ్యించదగిన విషయం. భవిష్యత్తులో ఎవ్వరూ హిందూ దేవి%–%దేవతలపై వ్యాఖ్యానించడానికి ధైర్యం చేయకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి” అని డిమాండ్ చేశారు. సమాజంలో మతభావాలను రెచ్చగొట్టేలా వ్యవహరించడం చట్ట విరుద్ధమని, రాజమౌళిపై వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పల్లె అంజయ్య. కంచుకోట నరసింహ. వేంకటేశ్వర్ జీ. కనుగుల మహేష్ . శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు

## పడగరాయి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో మహాఅన్నదాన కార్యక్రమం



హుజుర్ నగర్ నవంబర్ 21 నిజం చెపుతాం న్యూస్హుజూర్ నగర్ పరిధి ముత్యాల కెనాల్ కాలువ కట్ట ప్రక్కన స్వయంభుగా వెలసిన శ్రీ పడగరాయి గుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆ స్వామి భక్తులను ఆ మీతంగా ఆకర్షించిన ఆయన రూపం ఆ స్వామినీ చూడాలని భక్తులు. ఆ కొండకు చేరుకొని స్వామిని చూసి పరవశించి పోతున్నారు ప్రతి శుక్రవారం ప్రతిరోజు ఉదయం స్వామి వారి సన్నిధానంలో నిత్యం పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమనికి. భక్తులు తరలివచ్చి పిల్ల పాపలతో స్వామివారిని దర్శించు కుంటున్నారు దీనిలో భాగంగా ఆలయ కమిటీ వారు దాతల సహకారంతో ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు ఈరోజు అన్నదాన దాత ముసుకుల నరేందర్ రెడ్డి ప్రియాంక దంపతులు మగ్దునగర్ వాస్తవ్యులు శ్రీనివాసరావు మల్లీశ్వరి దంపతులు పాలకీడు వాస్తవ్యులు ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ భక్తులకు అన్నదానం చేయడం మా అదృష్టంగా భావిస్తున్నాను స్వామివారి సన్నిధిలో అన్నదానం చేసే భాగ్యం అందరికీ రాదు వచ్చిన మేము ఎంతో గర్వపడుతున్నామని వారు తెలియజేశారు ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ భక్తులు పనులను సైతం పక్కన పెట్టి స్వామి వారి సన్నిధికి తరలివచ్చి తమ మ్రొక్కు బడులు తీర్చుకుంటున్నారని వారు తెలియజేశారు అదే విధంగా ప్రతి ఒక్కరు ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు శాగం రెడ్డి కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి పొనుగుపాటి వెంకటేశ్వరరావు కోశాధికారి గుర్రం చిన్న వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు తోడేటి సర్వయ్య వీరవల్లి కోటేశ్వరరావు గురునాథం నాగరాజు శంకరమ్మ అంజిరెడ్డి నాగమణి అమరోజి నాగరాజ్ బండి నాగేశ్వరరావు బండి సుధా లచ్చ మల్లవెంకటేశ్వర్లు సీతమ్మ లక్ష్మీ గిరిజ తదితరులు పాల్గొన్నారు

# జన్నారంలో యథేచ్ఛగా ఇసుక దందా!!

**- సాక్ష్యాలు ఘోషిస్తున్నా స్పందన కరువు..**
**- నిద్ర నటిస్తున్న అధికారులు.. నంబర్ ప్లేట్లు లేని ట్రాక్టర్లతో ఇసుక మాఫియా జోరు**
**- మామూళ్లు ఇస్తే 'సేఫ్'.. లేదంటే కేసులే!**
**- అమాయకులపై ప్రతాపం.. అక్రమార్కులకు అభయం?**

జన్నారం, నవంబర్ 21,(నిజం చెపుతాం న్యూస్)



మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో ఇసుక అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా కోనసాగుతోంది.మండలంలో శాంతి భద్రతలు,ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన రెవెన్యూ,పోలీస్,ఫారెస్ట్ వంటి కీలక శాఖల అధికారులు ఉన్నప్పటికీ,ఇసుక మాఫియా మాత్రం ఎవరికీ భయపడకుండా రెచ్చిపోతోంది.కళ్లెదుటే సాక్ష్యాలు..అయినా చర్యలు శూన్యం.మండలంలో ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎన్నో ఫోటోలు,వీడియోలు,ఆధారాలు సోషల్ మీడియా గ్రూపుల్లో చక్కర్లు కొడుతున్నాయి.ఎక్కడ,ఎవరూ,ఎలా ఇసుకను తరలిస్తున్నారో స్పష్టమైన ఎవిడెన్స్ ఉన్నప్పటికీ అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇంతమంది అధికారులు ఉన్నా,ఇంత బాహాటంగా దందా సాగుతుంటే చూసీచూడనట్లు వ్యవహరించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇటుక బట్టీలకు ఇసుక తరలింపు..నంబర్ లేని ట్రాక్టర్ల హల్చల్ ముఖ్యంగా మండలంలోని పలు ఇటుక బట్టీల నిర్వహణ కోసం నిబంధనలకు విరుద్ధంగా భారీగా ఇసుకను తరలిస్తున్నారు.రోడ్ల మీద నంబర్ ప్లేట్లు కూడా లేని ట్రాక్టర్లు ఇసుకతో రయ్ రయ్ మంటూ దూసుకెళ్తున్నా అడ్డుకునే నాధుడే లేడు.ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే అధికారులు హడావిడి చేసి,ఆ తర్వాత మళ్లీ మామూలు ధోరణి అవలంబిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.మామూళ్లు ఇస్తే ఒక న్యాయం..ఇవ్వకపోతే మరో న్యాయమా?అధికారుల తీరుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అక్రమ రవాణాదారుల నుండి నెలవారీ ముడుపులు తీసుకుంటూ,వారిని వదిలేస్తున్నారని ఆరోపిస్తున్నారు.ఎవరైతే అధికారులు అడిగినంత పర్సంటేజీలు ముట్టజెప్పుతారో వారి జోలికి వెళ్లడం లేదని,కానీ ఎవరైతే డబ్బులు ఇవ్వరో లేదా ప్రశ్నిస్తారో వారి ట్రాక్టర్లను సీజ్ చేసి,కఠినమైన కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోతున్నారు.అమాయకులపై ప్రతాపం చూపిస్తూ,అసలైన ఇసుక మాఫియాకు అధికారులే కొమ్ముకాయడం ఎంతవరకు సమంజసం?ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి,జన్నారం మండలంలో జరుగుతున్న ఈ ఇసుక దోపిడీపై,పక్షపాత వైఖరి ప్రదర్శిస్తున్న స్థానిక అధికారులపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలి

**- బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ డిమాండ్**



నవంబర్ 21 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)సమస్య పరిష్కారానికి త్వరలోనే డీఈఓతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి నిర్మల్ప్రజలు, ప్రభుత్వానికి మధ్య ముఖ్యమైన వారధులుగా వ్యవహరిస్తూ, సమాజంలో ప్రజల సంక్షేమాన్ని కోరే మంచి మనసున్న వ్యక్తులు జర్నలిస్టులని నిర్మల్ జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంబడి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం నాడు విలేకరులతో మాట్లాడిన ఆయన, సమాజానికి నిస్వార్థంగా సేవలందిస్తున్న జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వం చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ముఖ్యంగా, జిల్లాలో ఉన్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో ఉచిత విద్యను అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) తో చరవాణి (ఫోన్) ద్వారా ప్రత్యేకంగా మాట్లాడారు. గతంలో పనిచేసిన డీఈఓ కూడా ఈ విషయమై సానుకూలంగా స్పందించి, ఒక 'ప్రొడింగ్ కాపీ'కూడా ఇచ్చారని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత అధికారి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన చంద్రశేఖర్ మాట్లాడుతూ, త్వరలోనే జిల్లాలోని జర్నలిస్టు సోదరులందరితో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, వారి చిరకాల సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపాలని విద్యాశాఖాధికారిని కోరారు. ఈ సమస్య పరిష్కారానికి సంబంధించి, త్వరలోనే విద్య శాఖాధికారి జర్నలిస్టులతో ప్రత్యేకంగా సమావేశం అవుతారని తాను ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు ఎంబడి. చంద్రశేఖర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందుబాటులో



నేరడిగొండ / సోనాల నవంబర్ 21(నిజం న్యూస్, ప్రతినిధి ):-సోనాల మండల ప్రజలకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నవి. ఈ పనిముట్లలో ఎస్సీ ఎస్టీ మహిళ రైతులకి 50%, ఇతరులకి 40% రాయితీ కల్పిస్తున్నారు. వ్యవసాయ యాంత్రీకరణ 2025 భాగంగా బ్యాటరీ పంపుల పై ఒక్కొక్క దానికి 1000 రూపాయల సబ్సిడీ, పవర్ స్ప్రేయర్స్ పై10000 రూపాయల సబ్సిడీ ,రోటవేటర్ల పై 50 వేల సబ్సిడీ ,రోటో పడలర్ ,కల్టివేటర్ ,కేజీ వీల్స్ పై 20 వేల సబ్సిడీ ,సీడ్ కం పర్టీ డ్రిల్లర్ పై 30 వేల సబ్సిడీ, పవర్ విడర్ పై 35 వేల సబ్సిడీ ,పవర్ టిల్లర్ పై లక్ష రూపాయల సబ్సిడీ, మేజ్ షెల్లర్ పై లక్ష రూపాయల సబ్సిడీ కేటాయించారు .ఇందులో భాగంగా మండలానికి జనరల్ కేటగిరి యందు 71, ఎస్సీ కేటగిరీ యందు 18, ఎస్టి కేటగిరి యందు 9 పనిముట్లు అందుబాటులో ఉన్నవి .ఆసక్తి గల రైతులు దరఖాస్తు తో పాటు పట్టాదారుపాస్ బుక్, ఆధార్ కార్డు, ట్రాక్టర్ యొక్క ఆర్సి జతపరిచి వ్యవసాయ విస్తరణ అధికారి కి అందజేయగలరు.

## డార్విన్ పరిణామ సిద్ధాంతం శాస్త్ర జ్ఞానానికి సోపానం

ఛార్లెస్ డార్విన్ తన జీవపరిణామ సిద్ధాంతాన్ని ప్రకటించిన రోజు 24 నవంబర్ 1859. ఈ ఆధునిక వైజ్ఞానిక కాలానికి ఆ సిద్ధాంతం ఎంత ముఖ్యమో గ్రహించడానికి, ఆ శాస్త్రవేత్త మీద ఉన్న గౌరవం ప్రకటించుకోవడానికి నవంబర్ 24ను 'ఎవల్యూషన్ డే' గా ప్రపంచ దేశాలన్నీ జరుపుకుంటున్నాయి. దీన్ని పెద్ద ఎత్తున మన దేశంలో కూడా జరపడం చాలా అవసరం. ఎందుకంటే వైజ్ఞానిక దృక్పథం దేశంలో బలపడాలని చెప్పిన భారత తొలి ప్రధాని నెహ్రూ స్థాయిని తగ్గించాలని ప్రయత్నిస్తున్న-ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ చర్యల్ని తిప్పికొట్టడానికి సామాన్య ప్రజలు వివేకవంతులై ఇలాంటి వైజ్ఞానిక కార్యక్రమాల్లో పాల్గొనడం తప్పనిసరి! జీవపరిణామ సిద్ధాంతం (థియరీ ఆఫ్ ఎవల్యూషన్) పనికిరానిదని ప్రభుత్వం దీనిని సిలబస్ నుండి తొలగించింది. భారత రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని ప్రవేశ పెడతామంటోంది. ఇలాంటి వాటిని అడ్డుకోవాలంటే, ప్రగతిశీల భావాలుగల వారంతా వైజ్ఞానిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుపుకోవాలి. 1909లో డార్విన్ శత జయంతి, అర్ధ శత వర్థంతి సందర్భంగా నూట అరవై ఏడు దేశాల నుండి నాలుగు వందల మంది ప్రముఖ శాస్త్రవేత్తలందరూ కేంబ్రిడ్జిలో సమావేశమై పెద్ద ఎత్తున డార్విన్‌కు నివాళులర్పించారు. ఆయన జీవశాస్త్రంలో చేసిన కృషిని శ్లాఘించారు. సామాన్య జనంలో డార్విన్ గురించి అవగాహన పెరగడానికి, ఆయన పరిణామ సిద్ధాంతాన్ని వారికి పరిచయం చేశారు. న్యూయార్క్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ అమెరికన్ మ్యూజియం ఆఫ్ నేచురల్ హిస్టరీలోనూ, రాయల్ సొసైటీ ఆఫ్ న్యూజిల్యాండ్ లోనూ, జరిపిన కార్యక్రమాలకు అనూహ్యంగా పెద్ద ఎత్తున జనం హాజరయ్యారు-యూనివర్సిటీ ఆఫ్ చికాగోలో నవంబర్ 24-28 మధ్య డార్విన్ శత జయంతి ఉత్సవాలు ఘనంగా జరిపారు. ఇలా ప్రపంచ దేశాల్లో జరిగిన, జరుగుతున్న కార్యక్రమాలు చాలానే ఉన్నాయి. ఇలాంటివి మన దేశంలో ఎన్ని జరిగాయి? అనేది ఆలోచించుకోవాలి!ఈ విషయాల్లో మన దేశ పరిస్థితులు మరీ దిగదుడుపుగా ఉన్నాయి. మతపరమైన పండగలకు స్కూళ్ళు, కాలేజీలు, ఆఫీసులకు సెలవులిస్తూ అర్థరహితమైన పండగల్ని ప్రభుత్వాలు ప్రమోట్ చేస్తున్నాయి. కుటుంబాలలో జరిగే పూజలు, పునస్కారాలు, ఆచారాలు, సంప్రదాయాల వల్ల యువతరం మెదళ్ళు కలుషితం అవుతున్నాయి. దేవుళ్ళ శోభాయాత్రల పేరుతో అసాంఘిక కార్యక్రమాలకు అవకాశం దొరుకుతోంది. వివేకవంతమైన, అర్థవంతమైన వైజ్ఞానిక కార్యక్రమాలు విద్యాసంస్థల్లోగాని, పౌర సమాజాల్లోగానీ, కుటుంబాల్లోగానీ ఏ ఒక్కటైనా నిర్వహిస్తున్నారా? అరుదు కదా? అందుకే ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సైన్సు కార్యకర్తలు, బాధ్యతగల పౌరులు, వివేకవంతులైన అధికారులు, మరీ ముఖ్యంగా మహిళలు పూనుకుని-దేశంలో కొనసాగుతున్న విషమ పరిస్థితులను అర్థంచేసుకుని, ఎక్కడికక్కడ ఎవరికి వారు వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందించే కార్యక్రమాలకు రూపకల్పన చేసుకోవాలి. ఒట్టి ఆలోచనలతో పని జరగదు. వాటిని ఆచరణలో పెట్టాలి. విద్యా సంస్థల్లో పని చేసే వారిపై బాధ్యత మరింతగా ఉంది. విద్యార్థులకు జీవపరిణామంపై, డార్విన్‌పై, సందర్భాన్ని బట్టి ఇంకా అనేక వైజ్ఞానిక అంశాలపై వ్యాసరచన/ఉపన్యాస పోటీలు పెడుతూ వారిలో వైజ్ఞానిక జిజ్ఞాస పెంచాలి. భావి భారత పౌరులు వారే గనక, మనం వారి మీదే శ్రద్ధ పెట్టాలి. వారిని హేతుబద్ధంగా ఆలోచింపజేయాలి. మానవవాదులుగా తీర్చి దిద్దుకోవాలి. చేస్తున్న కార్యక్రమాలతో మనం మరొకరికి స్ఫూర్తినిస్తూ ఉండాలి!ఎవరి వ్యక్తిగత విశ్వాసాలనో దెబ్బ తీయాలని మనం అనుకోవడం లేదు. అవి వాటి పరిధిలో ఉంటే సంతోషిద్దాం-అంతే! మత విశ్వాసాలెప్పుడూ వ్యక్తిగత స్థాయిలో ఉండాలి. అంతేగాని, వికృతంగా సమాజ స్వరూపాన్ని మార్చేంత దుర్మార్గంగా ఉండకూడదు. అయితే, మత విశ్వాసకులతో ప్రపంచం ప్రగతి పథాన నడవలేదని మాత్రం కచ్చితంగా చెబుదాం! మనషులంతా ఒక్కటి అని తెలుసుకున్న వాళ్ళం గనుక, విశ్వాసకుల్ని, అవిశ్వాసకుల్ని అందరినీ సమానంగా గౌరవిస్తాం. అయితే విశ్వాసకులు తమ అంధవిశ్వాసాల్ని వదిలేసి మానవవాదులుగా మారితే వారిని మరింతగా గౌరవిస్తాం%ౌ%సైన్సు కార్యకర్తలంతా ఆ పనుల్లో అవిశ్రాంతంగా పని చేస్తూనే ఉండాలి.చంద్రయాన్-3 విజయవంతమైందని, అందుకు కారణం తనే అన్నట్టు ఆన్‌లైన్‌లో దేశ ప్రజలకు కనపడి, భారతీయ మువ్వన్నెల జెండా ఊపిన నేటి ప్రధాని మోడీ చేసిన నిర్వాకం ఈ దేశ ప్రజలు గ్రహించాలి. ఇస్రో శాస్త్రవేత్తల జీతాల్లో కోతలు విధించడం గురించి-ఇస్రోకు ముడిసరుకు అందించిన వేల మంది సాంకేతిక నిపుణులకు, కార్మికులకు జీతాలివ్వకపోవడం గురించి-ఈ దేశ ప్రజలు తెలుసుకోవాలి. వారంతా పొట్ట పోసుకోవడానికి రోడ్ల మీద టీలు, టిఫిన్లు అమ్ముకోవడం, బయట మెకానిక్‌లుగా, డ్రైవర్లుగా పని చేయడం గురించి-ఈ దేశ ప్రజలు తెలుసుకోవాలి. ఇస్రో శాస్త్రవేత్తల కృషిని శ్లాఘించకుండా, దాన్ని తన ఎన్నికల ఎజెండాలో చేర్చుకోవడం గురించి-ఈ దేశ ప్రజలు తెలుసుకోవాలి.పైగా, పురాతన భారతీయ విమానయాన శాస్త్రంలో ఇవన్నీ రాసిపెట్టే ఉన్నాయని అబద్ధాలు ప్రచారం చేసుకుంటూ ఉండడం గురించి-ఈ దేశ ప్రజలు తప్పక తెలుసుకోవాలి. ఇది నేటి శాస్త్రవేత్తల కృషిని, స్థాయిని తగ్గించినట్లుగా ఉందన్న విషయం తెలుసుకుని ఈ దేశ ప్రజలు కలత చెందాలి! ఈ అంశాల గురించి సీరియస్‌గా ఆలోచించాలి. అర్థం చేసుకోవాలి. ఈ విషమ పరిస్థితుల్లోంచి బయటపడే మార్గాల్ని అన్వేషించుకోవాలి.నువ్వెవరు? ఎన్ని పరిణామాలు జరిగి, నువ్వు ఇలా మారావు-అన్నది తెలుసుకుంటే-నీ కళ్ళు తెరుచుకుంటాయి. ఎన్నెన్ని మానవ జాతులు ఉద్భవించి అంతరించాయి. ఎన్ని వలసల తర్వాత నీ జాతి ఇప్పుడు నువ్వున్న ప్రాంతానికి చేరింది? వంటి విషయాలు క్షుణ్ణంగా తెలుసుకోవాలంటే, జీవ పరిణామం గురించి పూర్తిగా తెలుసుకోవాలి. ఆ భగవంతుడి సృష్టిలో నీ పుటక ఒక భాగమని నువ్వింకా భావిస్తూ ఉంటే గనక, నీ మెదడులో చీకటి తొలగిపోలేదని అర్థం. జీవితంలో వెలుగులు కావాలనుకునేవారు తప్పక వైజ్ఞానిక స్పృహ పెంచుకుంటారు. జీవపరిణామం గురించి తెలుసుకుంటారు. మత మౌఢ్యాన్ని చావుదెబ్బ తీసిన డార్విన్ పరిణామ సిద్ధాంతం వెలువడిన ఆ రోజును గుర్తుచేసుకుంటారు. ప్రతి సంవత్సరం 'ఎవల్యూషన్ డే' జరుపుకుంటారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవంను నిర్వహించిన ముదిరాజులు



జన్నారం,నవంబర్ 21,(నిజం చెపుతాం న్యూస్) ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని శుక్రవారం జన్నారం మండల అధ్యక్షుడు దండవేణి శ్రీధర్ ఆధ్వర్యంలో ముదిరాజులు సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు.మత్స్యకార కార్మికుల వృత్తితో మత్స్యకార పథకాలు,రిజర్వేషన్ లను ప్రభుత్వం ద్వారా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ గౌరవ అధ్యక్షుడు దండవేణి చంద్రమౌళి,మండల సలహాదారు ఐలవేణి నర్సయ్య,ముదేళ్ల అరుణ్,గుర్రపు లక్ష్మణ్,సింగసాని రమేష్,దండవేని నారాయణ,అట్టెం రవి,గణేష్,రవి ముదిరాజులు తదితరులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన వ్యక్తి శవం లభ్యం



లోకేశ్వరం,నవంబర్ 21 (నిజం చెపుతాం) గత నాలుగు రోజుల క్రితం అదృశ్యమైన వ్యక్తి శవం శుక్రవారం పుష్పూర్ గడ్డెన్న ప్రాజెక్ట్ కాలువలో లభించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లోకేశ్వరం మండలంలోని పుష్పూర్ గ్రామానికి చెందిన బిందె దేవిదాస్ (60) ఈనెల 15 న తన బంధువుల అంత్యక్రియలకు ఓని గ్రామానికి వెళ్ళాడు. కాలినడకన తిరుగు ప్రయాణం పుష్పుర్ కు బయలుదేరాడు. రాత్రి సమయంలో కళ్ళు కనబడక పుష్ప గ్రామం దగ్గరలోని గడ్డెన్న వాగు ప్రాజెక్టు కాలువలో పడి చనిపోయాడని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఈనెల 17న మిస్సింగ్ కేసు నమోదు చేయగా శుక్రవారం శవం లభించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు లోకేశ్వరం ఎస్సై అశోక్ తెలిపారు.

## కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్





నవంబర్ 21 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) జలసంచాయ్-జనభాగీదారీ అవార్డును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఇటీవలి న్యూఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా స్వీకరించినందున, శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చాన్ని అందజేశారు. జిల్లాకు ప్రతిష్టాత్మకమైన అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. డిఆర్డిఓ విజయలక్ష్మిని ఎమ్మెల్యే సన్మానించి, అభినందించారు. అంతకుముందు పలువురు ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు కలెక్టర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు ప్రతిష్టాత్మక అవార్డు రావడంలో అధికారుల కృషి విలువైనదని అన్నారు. మున్ముందు రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ జిల్లా జాతిని మరింత నిలిపేలా తోడ్పాటును అందించాలని తెలిపారు.

## యువసేన ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 21 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా దిల్వార్ పూర్ మండలంలోని కాల్వ గ్రామంలో కత్తెరపాక రాజేష్, యువసేవ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువ ఉన్నందున వృదులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది అని.చలి తీవ్రత ఎక్కువ ఉన్నందున ప్రజలు అందరు జాగ్రత్తగా ఉండాలి అని ఏదైనా అనారోగ్య సమస్య ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్ళాలి అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కత్తెరపాక రాజేష్, యువసేన టీం సభ్యులు మహేష్, బోజన్న, రాజు, బానేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమాలు నిర్మల్ జిల్లాలో మారుమూల గ్రామాలలో యువతను మేలుకొలిపి అన్ని సమస్యలకు పరిష్కరించే విధంగా ఈ కేపిఆర్ యువసేన పనిచేస్తుందని ఈ సందర్భంగా వారు అన్నారు.

